
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 20, ఆగష్టు 2024 16 పేజీలు

# సాగునీటి కోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



16లో...

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ, ఏఎం ఆర్పిలో లెవెల్ కెనాల్ ద్వారా సాగునీటిని అన్ని గ్రామాలకు అందరు

# కొర్రీల కాలయాపన ఇంకెన్నాళ్ళు



- అంతుచిక్కని చిక్కుముళ్ళలో ఆందోళనలు
- స్పష్టత ఇవ్వని అధికారులు
- తలలు పట్టుకుంటున్న వ్యవసాయ శాఖ అధికారులు
- మళ్ళీ అప్పులు చేసి తిరిగి రుణాలు చెల్లించాల్సిందేనా ..?

8లో..

*భువనగిరి, ప్రభాతవార్త :*

రుణమాఫీపై నెలకొన్న కాలయాపనపై అధికార యంత్రాంగం నేటికి స్పష్టత ఇవ్వడం లేదు. ఫలితంగా అంతుచిక్కని చిక్కుముళ్ళతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.


సుమారుగా నెల రోజులు గావస్తున్నా సాంకేతిక సమస్యలు తోడవ్వడంతో రుణమాఫీలో రూ.50వేల లోపు రుణం పొందిన రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కకుండా పోయిన సంఘటనలు యాదాద్రి జిల్లాలో అనేకం ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలు ఒకవైపు, రైతుల నుంచి వస్తున్న ఒత్తిళ్ళ నడుమ వ్యవసాయ అధికారులు తలలు పట్టు కోవాల్సి న దుస్థితి దాపురించింది. బ్యాంకర్లు చేసిన తప్పి దాలకు క్షేత్రస్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు అడిగే సమస్యలపై నివృత్తి చేయ డానికి స్పష్టమైన విధివిధానాలు లేకపోవడంతో దాట వేయక తప్పడం లేదు. సుమారుగా 1000 మంది రైతుల నుంచి రుణమాఫీ జాబితాలో అర్హులు అయ్యి ఉండి ప్రయోజనం దక్క లేదని వ్యవసాయ శాఖ అధికారులకు లిఖిత పూర్వకంగా ధరఖాస్తులు చేసు కున్నారు. రైతుల నుంచి స్వీకరించిన అర్జీలను ఏ రోజుకు ఆ రోజు జిల్లా ఉన్నతా ధికారులకు చేరవేస్తున్నారే తప్ప సమస్యకు పరిష్కారం క్షేత్రస్థాయిలో కనిపించక పోతుం డడంతో అధికార యంత్రా ంగంపై అన్నదాతలు తీవ్ర అసం తృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కుటుం బాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలు సర్దుబాటు చేయ డంతో అనేకమంది రైతులు రుణం పరిమితి దాటి

# అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

## ద్రౌపది, శ్రీకృష్ణుడి అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మహిళలు

## సోదరుల ఆశీర్వాదాన్ని తీసుకున్న అక్కా చెల్లెళ్లు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సవాలతో రాఖీ పౌర్ణమి వేడుకలు





2లో...

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

రక్షాబంధన్ వేడుకలు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆనందో త్సా హాలతో జరుపుకున్నారు. ఎక్కడ చూసినా రాఖీలు కట్టడం కనిపించింది. అక్కా చెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమను చాటుకున్నారు. సదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ సోదరుల వద్దకు వెళ్లి రాఖీలు కట్టి రక్త సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ వేడుకలు ఆనంతోత్స వాలతో జరుపుకున్నారు. దుకాణాలు రాఖీలు కొనుగోలు చేసే వారితో నిండిపోయింది. ఎక్కడ చూసినా రాఖీలు కొనుగోలు చేసే కోలాహలం కనిపించింది. తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఎక్కువమంది కుటుంబ సభ్యులతో కుటుంబము కోలాహలంగా కనిపించేది. రాను రాను ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి చిన్న కుటుంబాలకు పరిమితమయ్యాయి. దీంతో చిన్న కుటుంబాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. అనురాగాలకు ప్రత్యేకగా వేడుకలను జరుపుకొని ఆప్యాయతలను చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి పండుగను జరుపుకోవడానికి పలు కథలు ఉన్నాయని పురణాలు, ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. రక్షాబంధన్‌కు శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. తమ సోదరులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సోదరీమణులు రాఖీలు కట్టి కోరుకుంటారు. హిందువులు తో పాటు జైనులు, సిక్కులు, బౌద్దులు, క్రైస్తవులు సైతం ఈ వేడుకలను జరుపుకోవడం

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

16లో..

# ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*



ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమ వారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులపై ఆయన సమీక్షిస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని ముఖ్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించాలని అన్నారు. సోమవారం 22 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యా దులను సమర్పించారు. వీటిలో ఎక్కువగా వ్యక్తిగత అంశాలు, భూములు, ఉద్యోగ, ఉపాధికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు



2లో..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలోని రైతు లను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు తహసిల్దార్ కార్యాలయ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సాయిరాం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.సుజిత్ పై రైతుల నుండి పలు ఆరో పణలు రావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోదాడ ఆర్డిఓను విచారణకు ఆఆదేశించారు. విచారణలో వాస్తవాలు నిజమేనని తేలడంతో కోదాడ తహసిల్దార్ సాయి రాంను బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుజిత్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేశారు. అదే విధంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన విభాగంలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న నాగారం తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ షఫీ ఉద్యోగుల నుండి పలు ఆరోపణలు రావడంతో

# అనురాగలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

మొదటి పేజి తరువాయి

సర్వసాధారణం. ఇతిహాసాల ప్రకారం ద్రౌపది, శ్రీకృష్ణుడు అన్నా చెల్లెలు. వారిది అత్యంత గొప్ప అనుబంధం. శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన శ్రీకృష్ణుడు చూపుడు వేలుకు రక్త గాయం అవుతుంది. గమనించిన ద్రౌపతి తన పట్టు చీర కొంగు చింపి వేలికి కడుతుంది. అందుకు కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీ కృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. రాఖీ పౌర్ణమి జరుపుకోవడానికి ఇదొక కథను ఇతిహాసాల ద్వారా తెలుస్తుంది. అదేవిధంగా శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు పాతాళంలో ఉండిపోతాడు. పరిస్థితిని గమనించిన శ్రీ మహాలక్ష్మి పాతాళానికి వెళ్లి బలి చక్రవర్తికి రాఖీ కట్టి తన భర్త అయినా శ్రీ మహావిష్ణువును వైకుంఠానికి తీసుకువెళ్తుంది. రక్షాబంధన్‌కి అత్యంత ప్రాధాన్యత ఏర్పడడానికి ఇదొక కథగా ఇతిహాసాలు చెబుతున్నాయి. ఇతిహాసాలు, పురాణాలు ప్రకారము రాఖీ పౌర్ణమి జరుపుకోవడానికి మరెన్నో కథలు ఉన్నాయి. మహిళలు తమ సోదరుల ఇంటికి వెళ్లి కుంకుమ బొట్టు



పెట్టి రాఖీలు కట్టారు. సోదరులు తమ సోదరీమణుల శిరస్సులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆ తర్వాత సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోదరులు తమ సోదరీహనులకు కానుకలను అందజేశారు. అన్నదమ్ముల పవిత్ర ప్రేమకు ప్రతీకగా నిలిచింది. ఇది ఇలా ఉండగా వివిధ రకాల రాఖీలను కొనుగోలు చేసుకుని సోదరులకు రాఖీలు కట్టారు. ఒక్క రూపాయి విలువ చేసే రాఖీల నుండి రూ.100 పైచిలుకు విలువచేసే రాఖీలను దుకాణాల్లో అందుబాటులో ఉంచారు. పెద్ద ఎత్తున మహిళలు దుకాణాలకు చేరుకొని డబ్బులు సైతం లెక్కచేయకుండా రాఖీలను కొనుగోలు చేసుకుని తమ సోదరులకు కట్టి ప్రేమ అనురాగాలను చాటుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ సోదరులను రాఖీలు కట్టేందుకు స్వగ్రామాలకు చేరుకోవడము గమనించదగ్గ విషయం. సంవత్సరానికి ఒకసారి సోదరి సోదరిమణులు ఈ పండుగను జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి సైతం సోదరులు ఉండే గ్రామాలకు, పట్టణాలకు చేరుకొని సోదరీ మణులు రాఖీలు కట్టి అనుబంధాలను పంచు కున్నారు. స్వీట్లు షాపులు కూడా మహిళలతో నిండి పోయాయి. రాఖీలు కట్టిన తర్వాత స్వీట్లు పంపిణీ చేయడంతో స్వీట్ల దుకాణాల గిరాకి పెరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు అత్యంత ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రేమానురాగాలను చాటుకున్నారు.



**-సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసా ఇవ్వడమే రాఖీ పండుగ విశిష్టత అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సంక్షేమ అదికారి కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న బాలసదనం చిన్నారులు కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు రాఖీ కట్టారు. దీనిలో ఏడవ తరగతి చదువుతున్న అనూష దివ్యాంగురాలు కలెక్టర్‌కు ఆప్యాయంగా రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలిపారు. బాలసదనం చిన్నారులు ఒక్కొక్కరుగా కలెక్టర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ పిల్లలను ఆశీర్వదించి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు, చైతన్య నాయుడు, పిల్లలు పూజ, అంజలి, ఆదిలక్ష్మి, వర్షిత, నవనీత, సౌమ్య ఆశించిన, మధనశ్రీ, రేఖ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్ధిష్ట గడువులోగా ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను పరిష్కరించండి

**ఎం ఏ మంరియు యుడి ప్రిన్సిపల్ సెక్రెటంరీ దాన కిషోర్**

**సిడిఎంఏతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఆదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్‌లతో వీడియో కాన్ఫరెన్స్**

**బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన కమిషనర్**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగష్టు 19, ప్రభాతవార్త :*

నిర్ధిష్ట గడువులోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. సోమవారం ఆయన సిడిఎంఏవిపి గౌతమ్‌తో కలిసి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అదనపు కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్, స్వయం సహాయక మహిళా బృందాల బ్యాంక్ లింక్ కేజ్‌లో పురోగతి, మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం, వీధి కుక్కలవలన్ల జరిగే ముప్పు తదితర అంశాలపై సమీక్షించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కమిషనర్ డా॥ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎల్ఆర్ఎస్ నిర్వహణ విధానం గురించి వివరిస్తూ ఎల్1 ఎల్2 ఎల్3 లాగిన్‌లను రెవన్యూ టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ విభాగాల సిబ్బందికి అందించామని ఇట్టి విభాగాల సమన్వయంతో ఎల్ఆర్ఎస్ పరిధిలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్వీకరించిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్నాయో నిర్ధారణ జరిపి ఎల్ 2 లెవల్‌కు పంపిచడం జరుగుతుందని ఎల్ 3 లెవల్‌లోకమీషనర్ ఆమోదిస్తారని బడా భవనాలు పెద్దనిర్మాణాలు ఐతు ఎల్ 4 స్థాయిలో గుర్తిస్తారని జీహెచ్ఎంసి వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో సదరు కమిషనర్‌కు జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు ఆమోస్తారని అన్నారు. ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కలిగించాడానికి సిబ్బందికి శిక్షణ అందించమని వెంటనే క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ మొదలు పెట్టాలని నవంబర్ వరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిడబ్ల్యుఎంసికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని, బ్లాక్ ప్లాంటేషన్‌ను పట్టణ ప్రకృతి వనాలు పార్క్‌లు ప్రభుత్వ స్థలాల్లో చేపట్టి పెద్దయెత్తున మొక్కలు నాటాలని ప్రధానం స్ట్రెచ్‌లలో మిగతా ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేప్టాలని పట్టణ ప్రకృతి వనాలు పార్క్‌లు ప్రభుత్వ స్థలాల్లో చేపట్టి పెద్దయెత్తున మొక్కలు నాటాలని ప్రధానం స్ట్రెచ్‌లలో మిగా ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేపట్టాలని ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆదేశించారు. అనిమల్ బర్‌త కంట్రోల్ సెంటర్‌లు (ఏబిసిలు) ఏర్పాటు చేసుకొని వీధి కుక్కల సంతతిని నియంత్రించాలని పట్టుకున్న వీధి కుక్కలను స్టేరైజేషన్ ఆపరేషన్ చేసి ఒక వేళ అలాంటి కుక్కలు కరచిన రేబిస్ వ్యాధి రాకుండా ఆంటీ రేబీస్ వ్యాక్సి న్‌లు ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. ప్రతి మునిసిపాలిటీలో డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్‌తో పాటు కంపోస్టింగ్ యూనిట్ ఉండాలని నగరంలో ఉన్న కంపోస్టింగ్ యూనిట్ స్థాయి పెంచి పెద్ద ఎత్తున కంపోస్టింగ్ ఎరువు తయారయ్యేల చర్యలు చేపట్టడంతోపాటు కొత్తగా కంపోస్టు యూనిట్‌లను గుర్తించి ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగాకొపోస్టు యూనిట్‌లను గుర్తించి ఏర్పాటు చేయడంతో పాటు డ్రై రిసోర్సు కలెక్షన్‌లో పురోగతి ఉండాలని దానా కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ 3 విభాగాలను సమన్వయ పరుస్తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలనకు 12 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని సర్వే నంబర్‌ల వారిగా దరఖాస్తుల పరిశీలన చెపడతామని తెలిపారు. బల్దియా పరిధికి సంబంధించిన 11 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగాఇప్పటివరకు బ్లాక్ ప్లాంటేషన్ హోం స్టెడ్ ప్లాంటేషన్ కలిపి 8 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ వరంగల్ లో ప్రస్తుతం ఒక ఏబిసి కేంనరదం అందుబాటులో ఉందని ఇక్కడ ప్రతి నిత్యం 25-30 వీధి కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్‌లు జరుగుతున్నాయని 20 రోజుల్లో పూర్తి చేసి ఆపరేషన్‌లు ప్రారంభిస్తామని తద్వారా ఆపరేషనన్ల సంఖ్య 60-70కి పెరుగుతుందని అన్నారు. డివిజన్‌ల వారిగా ప్రత్యేక కార్యచరణ తయారు చేసి ప్రణాళిక బద్ధంగా వీధి కుక్కల నియంత్రణ చేపడతామని తెలిపారు. ఎంసి ఈ ఆర్థిక సంవత్సరం 108 కోట్లు రూపాయలు స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ రుణాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 47 కోట్ల రూపాయల రుణం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర సిఎంహెచ్ఓ డా. రాజేష్ హెచ్ఓ రమేష్ టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ తదితరఉులు పాల్గొన్నారు.

# రైతుల అకౌంట్‌లో రెండు లక్షలు ప్రభుత్వం జమ చేయాలి

*చిట్యాల, ఆగష్టు 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్‌లో రెండు లక్షలు జమ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలో బాగంగా రైతు రెండులక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పి ఆచరణలో మాత్రం అనేక రకాలుగా నిబంధనలు విధిస్తూ రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని రైతులకు తెలియపరిచే విషయంలో ఇటు ప్రభుత్వము ఆటు వ్యవసాయ శాఖ అనుసరిస్తున్న విధానం వల్ల లక్షలాదిమంది రైతులకు రుణమాఫీ జరుగకపోవడంతో వారు పనులు మానుకొని బ్యాంకులు చుట్టూ వ్యవసాయం అధికారులు చుట్టూ తిరుగుతూన్నరని అన్నారు. రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా పంట రుణాలు తీసుకున్న రెండులక్షల లోపు రైతుల రుణాలన్నింటిని తక్షణమే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతాంగాన్ని కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు

మొదటి పేజి తరువాయి



రావడంతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్ విచారణలో వాస్తవాలు రుజువు కావడంతో సదురు ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మంత్రి జన్మదినం కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం

**పలువురు మహిళకు గాయాలు**

**వేడుకల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు**

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ఆగష్టు 19, ప్రభాతవార్త :*

గ్రేటర్ వరంగల్ పరిధిలో మంత్రి కొండా సురరేఖ జన్మదినాన్ని పురస్కరించుకొని కాశిబుగ్గలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల అత్యుత్సాహంతో వారు కాల్చిన బాంబులతో ప్రమాదవశాత్తు రాఖీ పౌర్ణమి పండుగకు అప్యాయంగా అన్నయ్యలకు రాఖఖీ కడదామని సంతోషంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన పలువురు మహిళా సోదరీమణులు గాయాల పాలయ్యారు. సోమవారం రాఖఖీ పౌర్ణమి సందర్భంగా అన్నయ్యలకు రాఖీ కట్టేందుకు నిజామాబాద్ మెట్‌పల్లిలో ఉంటున్న ఇంజారపు యాదగిరి కూతురు హరిణి అలాగే హనుమకొండకు చెందిన మహిళ వరంగల్ నగరంలోని కాశిబుగ్గకు రావడం అక్కడే కాంగ్రెస్ నేత మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు నిర్వహించి అన్నదానం చేయడంతోపాటు కార్యకర్తలు బాంబులు పెద్ద ఎత్తున కాల్చడంతో ఇద్దరు మహిళలు స్వల్పంగా గాయపడ్డారు. ఓ మహిళకు కాలు కాలిపోయింది. సంఘటన జరిగినప్పుడు వేడుకల్లో ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథులుగా పోలీస్ అధికారులు కూడా పాల్గొనడం ఓ విశేషం. కనీసం రహదారి వెంట పాదచారులు వాహనదారులు వెళ్తున్నారని గమనించకపోగా బాణాసంచా పేలుస్తున్నామని భావనే తప్ప పండగ పూట ఎదుటివారికి గాయాలు అవుతాయని జరగరాని ప్రమాదం జరిగితే ఎలా అనే ఆలోచన చేయకపోవడం విచారకరమని ఇలాంటి వేడుకల్లో పోలీస్ అధికారులు కూడా భాగస్వాములు కావడం ఏంటని ప్రజలు విమర్శిస్తున్నారు.



# కొండమల్లేపల్లిలో ఘనంగా ప్రపంచ పోటోగ్రఫీ దినోత్సవం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్పేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యూరే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్పేర్ అసోసియేషన్ ముఖ్యనాయకులు మాట్లాడుతూ క్షణక్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది పోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంల తెలిపే గొప్పతనం పోటోగ్రఫీకి మాత్రమే ఉంటుందని అన్నారు. చిత్ర రూపాన్ని పోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారిన వారి సేవలను కొనియాడారు. ప్రస్తుతం సమాజంలో పోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ లేకపోతే సమాజంలో ఉనికి లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.చిరంజాబు, గౌరవ అధ్యక్షులు సయ్యద్ పాషా, అధ్యక్షులు గంధం సురేష్, కోశాధికారి



శంకర్, ఉపాధ్యాక్షులు బొద్దుపల్లి రామకృష్ణ, యూనియన్ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, సతీష్,షేక్‌పాషా, రామకృష్ణ, వెంకటేష్, మహేష్, ఆశీర్వాద్, వరమేష్, వెంకట్,మురళి, రాకేష్, నవకాంత్, యువన్, మల్లేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సాగర్ ఎడమ కాలువలో బాలిక గల్లంతు

### పెండ్లి ఇంట్లో తీవ్ర విషాదం



**మిర్యాలగూడ, అగస్టు 19 ప్రభాతవార్త** తల్లిదండ్రులతో కలిసి మేనమామ పెళ్లికి ఉత్సాహంగా వచ్చిన బాలిక.. నాగార్జున సాగర్ ఎడమకాలువలో ప్రమాదవ శాత్తు పడి గల్లంతు కావడంతో.. బంధువులతో కళకళలాడాల్సిన పెండ్లి ఇంట తీవ్ర విషాదం నెలకొన ఘటన వేములపల్లి మండలం బుగ్గబావిగూడెంలో చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండలం కుసుమ వారిగూడెం గ్రామానికి చెందిన పోతురాజు తేజశ్రీ(14) వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన మేనమామ కోదాటి పరుశురాములు పెళ్లికిఈనెల 18న తల్లిదండ్రులతో కలిసి వచ్చింది. కాగా సోమవారం రాఖీ పర్వదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్న బాలిక మధ్యాహ్నం సమయంలో తల్లి విజయలక్ష్మి, మరికొందరు బంధువులతో కలిసి సమీపంలోని నాగార్జున సాగర్ ఎడమకాలువ వద్దకు దుస్తులు ఉతికేందుకు వెళ్లారు. కాలువలోకి దిగిన తేజశ్రీ ప్రమాదవశాత్తు నీటిలో పడి చూస్తుండగానే కొట్టుకపోయింది. అక్కడ ఉన్న బంధువులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని తెలిపారు.ఈ ఘనటతో పెండ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐదాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా రక్షా బంధన వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**



చౌటుప్పల్ పురపాలిక సంఘం కార్యాలయంలో మహిళా పారిశుద్య సిబ్బంది సమక్షంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు రక్షా బంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి ఆడపడుచు తమ కుటుంబ సభ్యునిగా సోదరాబావంగా భావించి రక్షా బంధన్ వేడుకలను నిర్వహించారు. పారిశుద్య సిబ్బంది చైర్మన్ రాజుకు రాఖీలు కట్టి ఆనందంతో మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, మేనేజర్ లింగయ్య, జవాన్ బోదుల నర్సింహా తదితరులున్నారు.

## పంతంగిలో దివీస్ అభివృద్ధి పనులు ప్రారంభం

**చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంతంగి గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ అన్నారు. గ్రామంలో సుమారు రూ.46 లక్షలతో నూతనం గా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనం, వాటర్ సంప్ నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు లు బాతరాజు సత్యం, పాలకూర్ల జంగయ్య, చీరిక సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు దివీస్ అధికారులు బి.గోపి, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కేతేపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ గ్రామం శివారు మూసీ నది ఒడ్డున తేది 16.8.2024 శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం మూసినది ఒడ్డుననీళ్లలో పడి ఉన్నదని ఉప్పల పహాడ్ గ్రామస్తులు తెలియజేయగా కేతేపల్లి పోలీసులు అట్టి మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ మార్చురికి షిఫ్ట్ చేయడం జరిగింది. శవానికి సంబం దించిన పూర్తి వివరాలు ఇంతవరకు తెలియరాలేదు. మృతుని వయస్సు సుమారు 60 సంవత్సరాలు, బూడిద రంగు టిషర్ట్, బ్లూ కలర్ ప్యాంటు ధరించి 2 మొలతాడులు కట్టుకొని ఉన్నాడని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

## నల్లబెల్లి బలరాం స్తూపావిష్కరణ

**చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు నల్లబెల్లి బలరాం స్మారక స్తూపాన్ని సోమవారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో బలరాం చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, ఎడ్ల సైదులు, ముకె ర్ల యాదయ్య, కంచి రవికుమార్; ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.బుచ్చిరెడ్డి, అవ్వారు గోవర్ధన్, నాగభూషణం, నల్లబెల్లి మాణిక్యం, క్రాంతి, దీప్తి, ప్రజా సంఘాల నాయకులు పాషా, బండారు నర్సింహా, గంగదేవి సైదులు తదితరులున్నారు.

## ఘనంగా ఫోటో గ్రాఫీ దినోత్సవ వేడుకలు

**బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త**



జుప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీబీనగర్ మండల కేంద్రంలో సోమవారం ఫోటోగ్రాఫీ దినోత్సవ వేడుకలను ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఎగురవేసి వేడకలను నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బీమిడి మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మాదిరెడ్డి శివరాంరెడ్డి, నెల్లుట్ల బాలక్రిష్ణ, మొరిగాడి శ్రీనివాస్, ఎలిమినేటి శ్రీకాంత్‌రెడ్డి, దేవరపల్లి దశరథ, తెల్జూరి సురేష్, పొట్ట మనోహర్, మన్నె లింగస్వామి, తేనేటి ప్రసన్నకుమార్, పాలకూర రాజేష్, పొట్ట రాజశేఖర్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కోదాడ ప్రభాతవార్త:** రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని మసీదు సెంటర్ వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చెరువు బజారుకు చెందినగునుగుంట్ల రామకృష్ణ(48) తన మనవరాలుకి ఆరోగ్యం బాగాలేక మందులు తీసుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో బస్టాండ్ వైపు నుండి హుజూర్నగర్ రోడ్డు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రామకృష్ణ అక్కడక్కడ మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న నల్లని మురళి, గూడెపు నవీన్, దాసోజు శ్రీనులకు గాయాలయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతుడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రజింత్ రెడ్డి తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

**దేవరకొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండలంలోని వైదోనివొంపు గ్రామంలో ఓ ఇంటిలో సోమవారం అక్రమంగా రవాణా చేసేందుకు రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయన్న సమాచారంతో డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్ పోలీసుల సహకారంతో దాడి చేయగా దాదాపు 10 క్వింటాల్ రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. నల్లగాసు కొండల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యాన్ని కొండల్ అక్రమ దందాను నడిపిస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన కార్డుదారులు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



## 22న వాహనాల వేలం పాట

**దేవరకొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వివిధ కేసులలో పట్టుబడి, సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 22న దేవరకొండ పట్టణంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు ముందుగా రూ. 10వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. వాహనాలు దక్కని వారికి చెల్లించిన నగదును తిరిగి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈవేలం పాట జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.




# బోగస్ ఓట్ల ఏరివేతకు ఆదేశాలు

*నడిగూడెం,ఆగష్టు19, ప్రభాతవార్త :*

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి అధికారులు బోగస్ ఓట్లను ఏరివేయనున్నారు. బూత్ లెవెల్ అధికారులు ఆయా బూత్‌ల పరిధిలో ఓటర్ల జాబితా వివరాలపై ఆరా తీసి బోగస్ ఓట్లను తొలగించున్నారు. మృతిచెందిన వారు గ్రామాల నుంచి వలస వెళ్ళిన వారిని గుర్తించి ఓటర్ల జాబితాల నుంచి తొలగించనున్నారు. 2025 జనవరి 01 నాటికి 18 యేండ్లు నిండిన వారు కొత్తగా ఓటు హక్కును పొందేందుకు ధరఖాస్తులు చేసుకునేలా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. అందుకు సంబంధించిన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. ఓటర్ జాబితాల్లో పేర్లు లేకపోతే తిరిగి ధరఖాస్తు చేసుకోవచ్చునని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఆన్‌లైన్‌లో కానీ, తహసిల్దార్ కార్యాలయంలో ఫారం 6ను తీసుకుని వివరాలను పొందుపరిచి ధరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్‌కార్డు, ఇంటి అడ్రస్సు సూచించే కరెంటు బిల్లు, ఇతర ఆధారాలను ధరఖాస్తు ఫారాలకు జత చేయాల్సి ఉంటుంది. కొత్త ఓటు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఫారం 06 ఓటర్ జాబితా నుంచి పేరు తొలగింపుకు ఫారం 7, తప్పు ఒప్పుల సవరణకు ఫారం 8, ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసేందుకు ఫారం 6బీ ఉపయోగించుకోవచ్చునని ఎన్నికల సంఘం ఆదేశించింది. బీఎల్‌వోల వద్దకు వెళ్ళలేని వారు స్వయంగా మొబైల్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పోర్టల్ ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చు. ఓటర్ గుర్తింపు కార్డు కావాలనుకునే వారు ఎన్నికల సంఘానికి సంబంధించి వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి. అందులో ఈ ఎపిక్ కార్డు డైన్‌లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి మొబైల్ ఎపిక్‌కార్డు నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఫారం 8 ద్వారా ఫోన్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవచ్చు. అనంతరం గుర్తింపు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. నేటి నుంచి బోగస్ ఓట్ల ఏరివేత కార్యక్రమం చేపట్టేందుకు రెవెన్యూ అధికారులు, బీఎల్‌వోలు సిద్ధం అవుతున్నారు.

# విద్యార్థులకు ఆర్థిక సహాయం కుర్చీలు బహుకరణ

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండల పరిధిలోని నరసింహులగూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు కోదాటి యుగంధర్ రావు వారి కుమారుడు కోదాటి పరాశర వీరి తాతగారైన కోదాటి నారాయణరావు ట్రస్ట్ పేరుమీద రూ.13వేల విలువగల కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహ గూడెం పాఠశాలలో పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థినికి వారి తాత అయిన కోదాటి నారాయణరావు పేరుమీద రూ.5వేలు ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుంది. ఆడపిల్లలు చదువుకోవడం కోసం వారిని ప్రోత్సహించడం కోసం ఆడపిల్లలకు మాత్రమే డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. మన ప్రాంతంలో ఆనాడు మొట్టమొదటి పాఠశాల మన నరసింహులగూడెం పాఠశాల పాఠశాలలో ఎంతో మంది చదువుకొని ఉన్నత



స్థాయికి ఎదిగేరని, అలాంటివారు పాఠశాలకు ఉదార సభవంతో పాఠశాల యొక్క అవసరాలను తీర్చుటకు ముందుకు రావాలని అన్నారు. తనవంతుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం గోన అనురాధ, రిటైర్డ్ జిహెచ్ఎం రావు, బుచ్చిరెడ్డి, సామాజిక కార్యకర్త, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ పొనుగోటి రంగా, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమేష్‌బాబు, హరికిషన్, యలగొండ రమేష్, ప్రకాశం, కృష్ణయ్య, శ్రీనివాసు, రజిని, నారాయణరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పూర్ణిమ వేడుకలు

*కోదాడ ప్రభాతవార్త:*



పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జంధ్యాల పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గోలి నాగరాజు నివాసంలో పద్మశాలీయుల కుల దైవం మార్కండేయ మహా మునికి పండితులు విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోకనక్షపవీత కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఏడాదికి ఒకసారి వచ్చే శ్రావణ పూర్ణిమకు ఎంతో విశిష్టత కలిగి ఉందని ఎంతో పవిత్రంగా భావించే ఈరోజున పాత జంధ్యాలను తొలగించి నూలుతో తయారుచేసిన కొత్త జంధ్యాలను ధరించడం మూలాన స్వామివారి ఆశీస్సులు కలుగుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జంధ్యాలను ధరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు కొంగరి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం, శ్రీనివాస్, గిరిప్రసాద్, దామోదర్, రత్నాకర్, మట్టయ్య, రాజేష్, బాలాజీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ దీక్ష విరమించిన చలమయ్య

*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*


జిల్లా లోని ప్రతి మండలంలో దివ్యాంగుల హక్కుల చట్టంను అమలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆధేశాలు

ఇచ్చారని, ఆమేరకు ఆమరణ నిరాహరదీక్ష విరమించాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ సోమవారం దీక్షా శిభిరం వద్దకు వచ్చి చెప్పడంతో గత కొద్ది రోజులుగా రిలేనిరాహరదీక్షలు, ఆతర్వాత ఆమరణ పనిరాహరదీక్షలు చేస్తున్న టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్య తన ఆమరణదీక్షను విరమించారు. ఆమరణదీక్ష చేస్తున్న టిడిజేఏసి అధ్యక్షుడు పివి చలమయ్యకు ఆసంఘం కోశాధికారి ఎస్‌కే.సైదులు, నాయకులు డేగల వేణు చేతుల మీదుగా పివి చలమయ్యకు నిమ్మరసం త్రాగించి దీక్ష విరమింప చేసారు. ఈ కార్యక్రమంలో టిడిజేఏసి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు గడుపూడి భాస్కరరావు, డేగల వేణు, వెంకట్, తోళ్ళ నాగులుమీరా, వెంకన్న, చందరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

*కోదాడ ప్రభాతవార్త:*

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం కోదాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కెమెరాను కనుగొన్న ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిపణీ చేసుకొని ఫోటో గ్రాఫర్లు ఒకరికి ఒకరు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినత్సోవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను కళాకారులగా గుర్తించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, జెమిని నరేష్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు, కార్యవర్గ సభ్యులు అల్లాబక్ష, సైదా, ఎస్ఎస్ శ్రీను, నరసింహారావు, వీరబాబు, నరేందర్, ఉపేందర్, శ్రవణ్, మణి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

రక్షాబంధన్ పర్వదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని మండల సిపిఎం కార్యాలయం నందు ఐద్వా మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రావెళ్ళ సుదర్శన్‌రావులకు ఐద్వా మహిళా సంఘం నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా, మండల నాయకులు బెల్లం లక్ష్మీ, మున్నంగి లక్ష్మీ, సిరికొండ వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రక్షాబంధాన్ వేడుకలు

*నడిగూడెం,ఆగష్టు19, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టు పక్కల గ్రామాల్లో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమానురాగాలు చాటు కున్నారు. సోదరుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్ళకు బహుమానాలు అందజేశారు. రాఖీపౌర్ణమి ప్రాధాన్య తను గుర్తించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా తమ సోదరుల వద్దకు చేరుకుని రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటుకున్నారు. పండుగ వాతావరణంలో కుటుంబసభ్యుల మధ్య వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని రామాపురం, రత్నవరం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, తదితర గ్రామాల్లో రాఖీపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

# ఇంటర్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్స్

*నడిగూడెం,ఆగష్టు19, ప్రభాతవార్త :*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశానికి నేడు ఉదయం 9 గంటలకు పాఠశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో, ఎస్సీ కేటగిరిలో ఒక సీటు, బైపీసీలో ఎస్సీ కేటగిరిలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అడ్మిషన్ పొందుగోరు బాలికలు నేడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లను తీసుకుని కళాశాలకు వచ్చి స్పాట్ అడ్మిషన్ పొందవచ్చునని అన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్ 9347444141కు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవచ్చునని అన్నారు.

# ఇచ్చిన హామీను అమలు చేయాలి

*నడిగూడెం,ఆగష్టు19, ప్రభాతవార్త :*

వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.12వేలు ఇస్తామని ఇచ్చిన హామీను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలీరేట్లు జీవోను సవరించి అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 26 నుంచి 28 వరకు హైద్రాబాద్‌లో జరగనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా రాఖీ వేడుకలు

*మునగాల ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమి సందర్భంగా మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకను ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లి అక్క తమ్ముడు ఆత్మీయత అనురాగానికి గుర్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. అన్నలకు తమ్ముళ్లకు తోబుట్టువులు రాఖీని కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. అనంతరం ఒకరికొకరు దీవెనలు తీసుకోవడం జరిగింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా పుట్టింటికి వచ్చిన ఆడపడుచులతో ఇండ్లు ఒక్కసారిగా కలకల్లాడిపోయాయి. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

# మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

-ప్రసాద దాతలు గుర్రం నరసింహులు, సోమసాని రాజమల్లయ్య కుటుంబ సభ్యులు





**రాజాపేట ప్రభాతవార్త:**

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రావణమాసం సోమవారం రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికలంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు గుర్రం నర్సింలు శిరీష, సోమసాని రాజమల్లయ్య హంస దంపతులు కుటుంబ సభ్యులు అందజేశారికి ఆరికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బుడుమ సత్యనారాయణ, బిర్రు శ్రీను, నంగునూరు రాజు, నాల్ల శేఖర్ కునూరు బిక్షపతి, సాయికిరణ్, తదితరులు పాల్గాన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్నాచెల్లెలు, అక్కా తమ్ముడు అనుబంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. తోడబుట్టిన సోదరీమణులు మెట్టినింటినుంచి పుట్టింటి ఉండే అన్నా, తమ్ముడు వద్దకు ఎంతదూరమున్నా వారివద్దకు చేరుకొని ఆనందంగా వారి చేతికి కట్టే కంకణం వారికి రక్షగా నిలుస్తుంది. అంతేగాకుండా ఇద్దరి మధ్య అనుబంధాలు, అప్యాయతలను కూడా పెంపొందిస్తాయి. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండలాలు, గ్రామాలలో రహదారులన్నీ మహిళలు, చిన్నారులతో సందడినెలకొన్నాయి. ఇంటింటా ఆడపడుచుల రాకతో ఆనందం వెల్లివిరిసింది. జిల్లావ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా నిర్వహించుకున్నారు.

## సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణ

**పాలకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని రాఖీపౌర్ణమి సందర్భంగా సోమవారం తెల్లవారుజామున శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణను సోమేశ్వర భక్త బృందం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో సుఖ సంతోషాలతో మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి మాజీ దేవస్థాన చైర్మన్ మారం శ్రీనివాస్, తాళ్లపల్లి రత్నాకర్, బచ్చు వెంకటేశ్వర్‌రావు, గజ్జి సంతోష్; బోనగిరి సాగర్, మదంశెట్టిభాస్కర్, బుగ్గారపు నాగరాజు, చిలుకమారి సోమేశ్వర్, సంగి కృష్ణమూర్తి, వేణురావు, శ్రీనివాస్, సోమేశ్వర భక్తబృందం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఘనంగా కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్‌మాండ్ డాగూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూత్రమే రమేష్, మచ్చ సతీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ రాపెల్లి శాంతయ్య, రాపెల్లి సదానందం, శివ, నరసింహులు, రాజు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవిభాగం జాయింట్ కన్వీనర్‌గా మిద్దెపాక సిద్దులు



**జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్‌గా మిద్దెపాక సిద్దులును నియమిస్తూ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నగారిగారి ప్రీతం నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా మిద్దెపాక సిద్దులు జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దులుకు కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్‌గా పదవి ఇచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం సిద్దులు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషిచేసిన జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షలు లింగాల నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ మెరుగు బాలరాజ్‌గౌడ్, మల్లేశ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ

**దేవరుప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

రాఖీ పర్వదినాన్నిపురస్కరించుకుని సోమవారం దేవరుప్పుల మండలం చౌరస్తాలో రాఖీల దుకాణాల వద్ద మహిళలతో సందడి నెలకొంది. సోదరికి నాన్న తరువాత నాన్న గా అన్న నిలబడుతాడు. రాఖీ పర్వదినం సందర్భంగా దేవరుప్పుల రహదారులన్నీకూడా రద్దీగా మారాయి. ఈ ఏడాది రాఖీ ధరలు మాత్రం కొండెక్కాయని మహిళలు అంటున్నారు. ఒక్కో రాఖీ ధర వందనుంచి ఐదువందల వరకు ఉన్నాయని తెలిపారు. రాఖీ పర్వదినం సందర్భంగా మెట్టినుంచి సోదరి పుట్టింటికి వచ్చి తన సోదరునికి రాఖీ కట్టి స్వీట్లు తినిపిస్తుంది. దీంతో సోదరుడుతనకు తోచిన కానుకలను సోదరికి అందచేస్తాడు. కుటుంబం అంతా కలవడంతో పండుగ వాతావరణం ఏర్పడుతుంది.

## రుణమాఫీ వినతులపై మండలాలకు అధికారుల నియామకం

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

రైతులు రుణమాఫీపై వినతులు అందించేందుకు గాను ప్రతీ మండలంలో ఒక వ్యవసాయశాఖ అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల అధికారుల పేర్లు, సెల్‌నెంబర్లు ఈవిధంగా ఉన్నాయి.

| మండలం | అధికారి పేరు | సెల్‌నెంబర్ |
|---|---|---|
| జనగామ | కరుణాకర్ | 7288894739 |
| బచ్చన్నపేట | విద్యాకర్‌రెడ్డి | 7288894741 |
| నర్మెట | సంతోషి | 7288894742 |
| తరిగొప్పుల | బీనా | 7288894737 |
| పాలకుర్తి | పరశురాం | 7288894732 |
| కొడకండ్ల | విజయ్‌రెడ్డి | 7288894737 |
| దేవరుప్పుల | సంతోష్ | 8096116885 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | చంద్రన్‌కుమార్ | 7288894727 |
| చిల్పూర్ | వినయ్‌కుమార్ | 8247637915 |
| జఫర్‌గడ్ | శిరీష | 7993368101 |
| రఘునాథపల్లి | శ్రీనివాస్‌రెడ్డి | 7288894730 |
| లింగాలఘణపురం | వెంకటేశ్వర్లు | 7288894731 |

ఆయామండలాల్లో వ్యవసాయ శాఖ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. జనగామ, రఘునాథపల్లి మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలోనూ మిగతా మండలాల్లో రైతు వేదికలోను అధికారులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతీ రైతు సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు ఈ విషయమై సంబందిత అధికారులను మండలాల్లో కలిసి వినతులు అందించాల్సిందిగా తెలియచేశారు. అదేవిధంగా కెనరా బ్యాంక్ నవాబుపేట, జనగామ బ్రాంచ్‌లలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ బ్రాంచ్‌లోను సాంకేతిక కారణాలతో రైతుల పేర్లు రుణమాఫీ లిస్టులో రానందున వారిపేర్లను ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు.

## జనగామలో న్యాయవాదుల విధుల బహిష్కరణ


**జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**



హైదరాబాద్ కూకట్‌పల్లి బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా పనిచేస్తున్న పి.సంతోష్‌ను అకారణంగా బోరబండ పోలీసులు కొట్టి గాయపరిచినందుకు గాను సోమవారం జనగామ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. తెలంగాణ అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగాఈరోజు జనగామలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. ఈసందర్భంగా కోర్టు ఎదుట న్యాయవాదులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగాయని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకరావాలని జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలగందుల చంద్రరుణి డిమాండ్‌చేశారు. అదేవిధంగా బోరబండ ఇన్‌స్పెక్టర్ జమాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో న్యాయవాదుల సమస్యలపై చర్చించారు. న్యాయవాదులు ఎ.లక్ష్మణస్వామి, హరిప్రసాద్ యాదవ్, జాన్‌రెడ్డి, కర్రె ఎల్లారెడ్డి, పానుగంటి శ్రీనివాస్, నాగరాజు శర్మ, ఆలేటి సిద్దిరాములు, బీవీఎస్‌బీపీ వజ్జులు, రవీందర్, ఎన్‌బి. కిషన్‌గౌడ్, సురేష్; కోటాశంకర్, సురేష్; రాజశేఖర్, ఉమాపతి, కిరణ్, సత్తయ్య, అమృతరావు, స్వప్న, నర్సింగ, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**దేవరుప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :**



పాలకుర్తి నియోజకవర్గ అక్కాచెల్లెళ్లకు అన్నాతమ్ముళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలియచేశారు. సోమవారం రక్షాబంధన్ పండుగ సందర్భంగా అందరూ ఆనందంగా రక్షాబంధన్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి కూడా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## కన్నుల పండువగా కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



పౌర్ణమి తిధిని పురస్కరించుకుని ప్రసిద్ధ హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్రోక్తంగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ కైంకర్యాలను వివరిస్తూ ఆచరించారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు, అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో జంధ్యాల పౌర్ణమి వేడుకలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



శ్రావణమాసం పౌర్ణమి రోజును రక్షబంధనం మరియు జంధ్యాల పౌర్ణమిగా కూడా వ్యవహరిసా ్తరు. పద్యశాలీలు నూలు పుట్టినరోజుగా భావించే జంజముల పున్నమి సందర్భంగా మడంలంలోని మాండ్ర గ్రామంలో నెలవైఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో , నూతనంగా నిర్మాణం అవుతున్న మద్దెలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజాభిషేకములు అర్చకులు ఉత్తరపల్లి నరసింహా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సామూహికంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గాయత్రి మంత్రాన్ని జపిస్తూ జంజములు మార్చుకున్నారు. కార్యక్రమంలో డా॥వనం యాదగిరి, స్వామి, పున్న వాసుదేవులు, మిర్యాల వెంకటేశం, దానయ్య, నర్సింహ్మా, ఇంజమూరి రామలింగం, యాదగిరి, వనం లక్ష్మయ్య, ఈపూరి నాగయ్య, పోచం మల్లయ్య, లింగస్వామి, వనం నాగార్జున, పున్న దశరధ, పద్మశాలీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

## సోదరభావానికి ప్రతీక రాఖీ పండుగ

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



సోదరభావానికి ప్రతీక అయినా రక్షాబంధన్ వేడుకలను మండలమంతటా ఘనంగా నిర్వహించారు. అక్కలు, చెల్లెళ్ళు తమ తమ సోదరులను ఆశీర్వదించడానికి వారినుండి ఆశీస్సులు పొందడానికి వారికి రక్షగా భగవంతుడు ఉండాలని కోరుతూ వారికి రాఖీలను కట్టి మిఠాయిలను తినిపించుకున్నారు. ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. దూరం ప్రాంతాల్లో ఉన్న తమ సోదరుల ఇళ్ళకు వెళ్ళడానికి మహిళలు బస్టాండ్ లలో, రోడ్డుపైనా బారులు తీరారు. మండే ఎండను కూడా లెక్కచేయకుండా తమ సోదరుకొరకు ప్రయాణాలు కట్టారు. అనాదిగా సోదరులకు భగవంతుడు రక్షగా ఉండాలని, సోదరులు తమకు రక్షగా ఉండాలని భగవంతుణ్ణి కోరుతూ జరుపుకునే రక్షబంధన్ వేడుకలు అందరిలో ప్రేమానురాగాలను నింపుతూ మరో సంవత్సర కాలం వరకూ ఆ మధురానుభూతులను నెమరవేసుకునే అనుభవాలను పంచుతాయి. అయితే కేవలం తోబుట్టువులే కాదు సహోదరప్రేమను పంచే ప్రతీ ఒక్కరికీ రాఖీలతో తమ కృతజ్ఞతను తెలిపారు. వారు నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని కోరుకున్నారు.

## ముక్కంటీశుని మాసకళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*

మూకళ్ళతో మూడుకొండలపై నెలవైఉన్న ముక్కంటీశుడు భక్తుల కొంగుబంగారమైన చెర్వుగట్టు గ్రామంలో విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పౌర్ణమి తిధిని పురస్కరించుకుని స్వామి వారి మాసకళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చ కులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకత్వంలో అర్చకబృందం వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కారర్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉత్సవాలు నిర్వహించాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*



పండుగలకు, పెండ్లిళ్ళకు, ఇతర ఉత్సవాలకు డిజెలను ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహించే డిజెలపై చట్టపరమైన చర్యలు డిజె ఆపరేటర్లు మరియు ఉత్సవాల నిర్వాహకులపై చేపడతామని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డిజె ఆపరేటర్లతో ధ్వని కాలుష్యం వ్యాపించడంపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ డిజెలను మోగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నియమిత సమయంలోపు ఉత్సవాలను ముగించుకుని శాంతియుతంగా ఉండాలని తెలిపారు. నియమాలను అతిక్రమిస్తే డిజెలను సీజ్ చేస్తామని అన్నారు.

## జీవో నెం.29 ని రద్దు చేయాలి

**డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** గ్రూపు 1 మెయిన్స్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేసే జీవో నెంబర్ 29ని తక్షణమే రద్దు చేయాలని, నిరుద్యోగులకు న్యాయం చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్ 1 ఓపెన్ కేటగిరి పోస్టులకు 1:50 నిష్పత్తి ఎంపిక అభ్యర్థుల జాబితాలో ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల వర్గాలకు చెందిన వారు ఉన్నారో ప్రభుత్వం బయట పెట్టాలని కోరారు. గ్రూప్ 1 ఓపెన్ కేటగిరి పోస్టులకు రిజర్వేషన్ పాటించకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55 నిబంధనల మేరకు అభ్యర్థులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పొందుపరిచిన కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని తెలిపారు. జీవో నెంబర్ 46 అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మునుగోడు వార్త

## బేరి యాదమ్మ పార్థీవదేహానికి నివాళులు

*మునుగోడు,19ఆగష్టు,ప్రభాతవార్త:*



జాతీయ మాల మహానాడు మాజి మునుగోడు మండల అధ్యక్షుడు, ప్రజా నేత్రం పత్రిక సంపాదకులు బేరి లింగస్వామి మాతృమూర్తి బేరి యాదమ్మ ఆదివారం మృతి చెందారు. సోమవారం మాల మహానాడు నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు, మునుగోడు మండల జర్నలిస్టులు యాదమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్టీరింగ్ కమిటి సభ్యులు గోలి సైదులు, రాష్ట్ర కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివరాజు, మండల అధ్యక్షుడు చలిచిమల యాదగిరి, నాయకులు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్, రెడ్డిమల్ల యాదగిరి ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*మునుగోడు,19ఆగష్టు,ప్రభాతవార్త:*



మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన కొంపల్లి యాదయ్య, నర్సమ్మ కుమార్తె వివాహానికి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టికోటి శేఖర్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్, పాలకూరి యాదయ్య, జెవి. గౌడ్, కర్నాటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మర్రిగూడ,19ఆగష్టు,ప్రభాతవార్త:*

మండలంలోని ఖుదాబక్షిపల్లి గ్రామం 1985 బ్యాచ్‌కు చెందిన ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంసోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాశం ఈశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డానియల్, నరసింహారెడ్డి, అరుణ్ కుమార్, అంజయ్య, రమా, తులసి ,పూర్వ విద్యార్థులు నీల యాదగిరి, పుల్లంల రవి, మాదగోని శేఖర్, చింతల నిరంజన్, పల్లె మహేందర్, కోట్ల శ్రీను, జయమ్మ, మాధవి, ప్రభావతి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక కనుకదుర్గ దేవాలయ సెంటర్‌లో చిట్యాల మండలం ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షుడు దేవనబోయిన సైదులు, జిల్లా గౌరవ సలహా దారులు ఏళ్ల బయ్యన్న, ఆవుల ఆనంద్, కురాకుల సుదీర్, చొప్పరి లింగస్వామి, గాలి యాదగిరి, మెండే నర్సింహ, గంజి వేణు, ఎద్దు శేఖర్, చిర్రబోయిన రవి, పంగరెక్క ప్రణయ్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన బిక్కుమియా కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా అనారోగ్యంతో ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డు ఇంచార్జి కోనేటి ఎల్లయ్య రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్, రావుల వెంకన్న, ఇరిగదిండ్ల గణేష్, జిట్ట శేఖర్, మాదగోని నాగరాజు, కోనేటి శ్రీను, మేకల బిక్షం, అయితగోని సత్యనారాయణ, పల్లెమోని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో రక్షాబంధన్ వేడుకలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*

పని ప్రదేశాల్లో ముఖ్యంగా జీవితకాలం ఒకే చోట కొనసాగాల్సిన విశ్వవిద్యాలయాల్లో సహోద్యోగుల మధ్య సోదర భావం, ప్రేమానురాగాలు , బాధ్యతలు మరియు పని ఒత్తిడిలను , స్పర్ధలను అధిగమించేందుకు అవసరమని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రియ అన్నారు.సోమవారం రక్షబంధన్ సందర్భంగా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.అనిత కుమరాఇ , ప్రగతి తదితర అధ్యాపకులతో కలిసి సహాధ్యాపకులందిరికీ రాఖీలను కట్టి మిఠాయిలను తినిపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృత్తి మరియు కుటుంబ బాధ్యతల్లో తలమునకలయ్యే మహిళలకు పనిప్రతేశాలు సహకారంగా ప్రోత్సాహకంగా ఉండేందుకు రాఖి లాంటి సాంప్రదాయ ఉత్సవాలు ఉపకరిస్తాయి అని అన్నారు.కార్యక్రమంలో ఓఎస్‌డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, లక్ష్మల్ల మధు, శ్యాంసుందర్, రామకృష్ణ, షరీఫ్, శ్రీకాంత్, ఆనంద్, ఆరవింద్, సైదులు, లచ్చు నాయక్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



## అనురాగం ... అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ

### మండల వ్యాప్తంగా వైభవంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అక్కా తమ్ముడు, అన్నా చెల్లెల ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ. ఈ పండుగ వెలకట్టలేని.. వదులుకోలేని మమతానురాగాలకు ప్రతిరూపం. ప్రపచంలో ఎక్కడ ఉన్నా సోదరిమణులు తమ సోదరులకు రాఖీ కట్టి రక్తసంబంధాన్ని చాటిచెబుతారు. సోమవారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆడపడుచులు తమ తోబుట్టువులకు రాఖీ కట్టి ఆప్యాయతను పంచుకున్నారు. అనంతరం అన్నదమ్ములు... అక్కాచెల్లెల్లకు తమకు తోచిన విధంగా కానుకలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా ఆడపడచుల రాకతో ఆయా కుటుంబాల్లో సందడి నెలకొంది.

## నేరడలో ఘనంగా యజ్ఞోపవీతధారణ

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీఆండాళ్ శ్రీఅళ్వార్‌ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రావణ పౌర్ణమి సంద ర్భంగా నూలు పూర్ణిమి యజ్ఞోపవీతధారణ భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన, గాయత్రీ హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి కులస్థులు సామూహికంగా నూతన యజ్ఞోపవీతా ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.


## ఐకమత్యంతో పండుగలను నిర్వహించుకోవాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త*

సనాతన సాంప్రదాయం మనకు అందించిన పండుగలను వేడుకలను అందరూ కలిసి మెలిసి ఆనందోత్సాహాలతో ఐకమత్యంగా జరుపుకోవాలని పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ అన్నారు.సోమవారం రక్షాబంధన్ సందర్భంగా దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు బండారు సందీప్, భిస్మారెడ్డిల సహకారంతో అందరికీ రాఖీలు మహిళలతో కట్టించారు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తోడబుట్టిన వారే కాదు సమాజంలో అందరినీ సోదర సోదరీమణులుగా భావించి ఒకరికొకరు రక్షగా నిలబడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఇడుకుళ్ళ భిక్షమయ్య, పసునూరి పాండురంగయ్య, పసునూరి దయాకర్, దోసపాటి విష్ణుమూర్తి, బండారు రాంబాబు,పసునూరి చంద్రశేఖర్, బాశెట్టి శ్రీనివాస్, ప్రజ్ఞాపురం కృష్ణ, శ్యాం, గర్రె వెంకన్న, దేవహర్షిణీ తదితరులు పాల్గొన్నారు.

## సోదర ప్రేమకు చిహ్నాం రక్షాబంధన్

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*



మండలంలో అన్ని గ్రామాలలో సోమవారం రాఖీ పండుగను అన్నా చెల్లెలు తమ్ముడు అక్కలు రాఖీలు కడుతూ రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ అనగానే మనకు అక్క తమ్ముళ్లు అన్న చెల్లెలు గుర్తుకు వస్తారు. అన్న ఎంత దూరంలో ఉన్నా చెల్లెలు అన్న దగ్గరకు వెళ్లి రాఖీ రోజు చెయ్యి మనికట్టుకు రాఖీని కడతారు. అన్న చెల్లెళ్లతో పాటు అక్క తమ్ముళ్ల సోదర ప్రేమ తాజాగా రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు సైతం ఘనంగా రాఖీ పండుగను, ఘనంగా జరుపుకున్నారు.




## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

*నకిరేకల్ 19 ప్రభాతవార్త*

రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి అండగా ఉన్నప్పుడే అందరికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. సోదర సోదరీమణులు ఒకరికొకరు అండగా అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ. సమాజంలో సోదరభావాన్ని పెంపొందించి ప్రేమానుబంధాల్ని పెంచే రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించిందని ఇప్పటికే ఉచిత బస్సు, 500 లకే గ్యాస్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు.

## సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

*నకిరేకల్ 19 ప్రభాతవార్త*



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. రాఖీ పండుగ సందర్భంగా దైద రవిందర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకునికి రాఖీ కట్టి శుబాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ సోదరీమణులు. వెలకట్ట లేని బంధాలను వదులుకోని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండుగ. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క సోదరుడు సోదరీమణులకు అండగా ఉండాలని కోరుకుంటూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవిందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

## చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం :యువకుడి మృతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు చెట్టును ద్విచక్ర వాహనం ఢికొని యువకుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం లోని పేరేపల్లి గ్రామశివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. చిట్యాల ఏఎస్ఐ జానారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .... పేరేపల్లి గ్రామానికి చెందిన రూపని రాజశేఖర్ (31) జేసిబి డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 18వ తేదిన రాత్రి వెలిమినేడులో విధులు ముగియడంతో తన ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళుతున్నాడు. ఈ క్రమంలో సుమారు 11.40 గంటల సమయంలో గ్రామశివారుకు చేరుకోగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్ళగా ప్రమాదవశాత్తు అక్కడ ఉన్న చెట్టును ఢీకొట్టాడు. దీంతో రాజశేఖర్ తలకు బలమైన గాయమవ్వడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని సోదరుడు రాముడు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# పల్లె ప్రకృతివనంలో చెట్లు నరికివేత

**చింతపల్లి,19ఆగష్టు,(ప్రభాతవార్త):**
ఒకవైపు రాష్ట్రంలో వన సంపదను పెంచాలని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ పల్లె ప్రకృతి వనాల పేరుతో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేస్తుంటే దానికి సహకరిస్తూ మొక్కల సంరక్షణకు పాటు పడాల్సిన జనం పల్లె ప్రకృతి వనంలోని ఏపుగా పెరిగిన చెట్లను నరికివేసిన సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే మల్లారెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనంలో ఐదేళ్ల క్రితం కానుగ ,అడవి తంగేడు,ఇతర పండ్ల మొక్కల వంటి సుమారు 2వేల మొక్కలను రూ.5 లక్షలు వెచ్చించి పెంచారు.ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అదును చూసి అందులో సుమారు 80చెట్లను నరికివేశారు.ఈ విషయం గ్రామ కార్యదర్శికి గ్రామస్తులు సమాచారం ఇవ్వగా, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి అధికారుల ఆదేశాలు లేకుండా చెట్లు నరికి వేశారని నిర్ధారించి స్థానిక ఎంపిడివో,




ఎంపివో,ఎపివోకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.విచారణ జరిపి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో కూడా కార్యదర్శి ఫిర్యాదు చేశారని సమాచారం.దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారడం గమనార్హం.

# కొర్రీల కాలయాపన ఇంకెన్నాళ్ళు ..?

మొదటి పేజీ తరువాయి
పరిమితి దాటి రుణమాఫీలో ప్రయోజనం పొందకుండా పోయిన పరిస్థితులు ప్రధానంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలోని రైతుల జాబితాలను ప్రభుత్వానికి పంపించే సందర్భంలో డాటా ఆపరేటర్‌లు చేసిన కేవ్వైపే తప్పుడు గణాంకాలు కొంతమంది రైతులకు శాపంగా మారాయి. ఫలితంగా అనేకమంది రైతులకు రుణమాఫీ నిధులు అందని ద్రాక్షగా మారాయి. రేషన్‌కార్డులో ఒక పేరు, పట్టాదారు పాస్‌పుస్తకంలో మరో పేరు, ఆధార్‌కార్డులో ఒకరకంగా, బ్యాంకు ఖాతాలో మరోలా పేర్లు ఉండడంతో రుణమాఫీ జాబితాలో కొంతమంది రైతుల పేర్లు గల్లంతయ్యాయి. దీనికి తోడు రేషన్‌కార్డు లేదని అనేకమంది నిలువ నీడ లేని రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో చోటు దక్కకుండా పోయిన పరిస్థితులు అనేకం ఉన్నాయి. ఇదిలా ఉండగా ... ప్రభుత్వం సాంకేతిక సమస్యలను పరిష్కరించకపోవడమే కాకుండా బ్యాంకర్ల తప్పి దాలతో కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలను పొందుపరిచి రుణమాఫీ పథకానికి దూరం చేసిన అర్హులైన రైతులకు ప్రయోజనం చేకూరేలా స్పష్టమైన ఉత్తర్వులు నేటికి జారీ చేయలేదు. రూ.2లక్షలకు పైగా రుణాలున్న రైతులు తిరిగి బ్యాంకర్లకు చెల్లిస్తేనే రుణమాఫీ నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికి ఎప్పటి వరకు రూ.2లక్షలకు పైగా తీసుకున్న రుణాలను చెల్లించాలో స్పష్టత లేకుండా పోయింది. ఒకే కుటుంబంలో నలుగురు, ఐదురుగు రైతులు ఉండడంతో పట్టాదారు పాస్‌పుస్తకాలను బ్యాంకుల్లో పెట్టి రుణాలు పొందిన రైతులు తిరిగి రూ.2లక్షల పైన పొందిన రుణాలను చెల్లించాలంటే వడ్డీవ్యాపారుల వద్ద అప్పుసప్పు చేసి చెల్లించాల్సిన దుస్థితి నెలకొన్నది. ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 111 పీఏసీఎస్ సొసైటీల ఆధ్వర్యంలో రూ.279.76కోట్ల రుణమాఫీ జరిగింది. దీంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు విడతలుగా 67,049 మంది రైతులకు రూ.538.89 కోట్లు రుణమాఫీ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1లక్షలోపు రుణాలను మాఫీ చేస్తే 3,39,649 మందిరైతులకు గాను రూ.2694.92 కోట్లు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తే ప్రస్తుతం రుణమాఫీ పథకంలో 59,726 మంది రైతులకు గాను రూ.364.75కోట్లు మాఫీ జరిగినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. రుణమాఫీ జరగకపోవడానికి గల కారణమేంటో ఏ ప్రతిపాదికన అర్హులను గుర్తించారో ఏ కొలమానాలతో అనార్హులను తేల్చారో తమకే అంతుపట్టడం లేదంటూ అధికారులే పేర్కొంటొండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొర్రీల కాలయాపనకు స్పష్టత ఇస్తూ అర్హులైన రైతులందరికి రుణమాఫీ జరిగేలా మార్గదర్శకాలు జారీ చేసి అన్నదాతలకు ఆపన్నహస్తం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశముల అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి బాలచంద్రుడు తరంగిణిలు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠ హారాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషి మాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న



జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు కొత్తా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 13 దరఖాస్తులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్‌లతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 5, డీఎంహెచ్ఓ 1, డీపీఓ 2, ఆర్అండ్‌బి 1, ఇతర శాఖలు 4, మొత్తం 13 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, శ్రీలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు జడ్పి సీఈఓ అప్పారావు, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, సిపిఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**మోతె,19ఆగష్టు,(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో సోమవారం మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్‌రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పండు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పదనం ఒక ఫోటోగ్రఫీకే ఉందని అన్నారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను కళాకారులుగా గుర్తించి ఆదుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు శేఖర్,సహాయ కార్యదర్శి మధు, గౌరవ సలహాదారులు ఎండి జానిమియా, శీలం హను మంతరావు, ఎలమంచి, కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

**హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 19 (ప్రభాతవార్త)**
అన్నా చెల్లెళ్ల అనుబంధానికి అద్దం పట్టే ప్రతీక రాఖీ పండుగ అని మాజీ జడ్పీటిసి కొప్పు ల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమరవరంలో తమ స్వగృహంలో సోదరి కుందూరు విజయలక్ష్మి రాఖీ కట్టించుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో అన్నా చెల్లెళ్ల అనురాగానికి ఆప్యాయతకు గుర్తుగా రాఖీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాఖీ పౌర్ణమిని శ్రావణ మాస పౌర్ణమి అనికూడా పిలుస్తారని ఈ సందర్భంగా చం ద్రునికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాఖీ కట్టిన చెల్లెలు ప్రేమకు ఆలంబనగా సోదరీమణులకు సోదరులు వారికి నచ్చిన కానుకలిచ్చి ప్రేమను చాటుతారని ఆయన తెలిపారు.



## సామేలుకు రాఖీ కట్టిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**తిరుమలగిరి (ప్రభాతవార్త):**
తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి దానసరి సీతక్క రాఖీ కట్టారు. అనంతరం ఆమె సామేలుతో మాట్లాడుతూ అందరూ సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మంచి సేవను అందిస్తూ నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె చెప్పారు.



## ఘనంగా గాయత్రిధారణ మహోత్సవం

**చిట్యాల, ఆగష్టు 19, (ప్రభాతవార్త):**
భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్క రించుకొని స్థానిక శివాల యంలో సోమ వారం గాయత్రీ ధారణ పూజా కార్యక్రమం నిర్వ హించారు. శివాలయం అర్చకులు, ధాన్య శిక్షకులు పున్న పండు మంత్రోచ్ఛారణలతో గాయత్రీ ధారణ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లామనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, చిలుకూరి ప్రసాద్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాశ్, గంజి యాదగిరి, గంజి గోవర్ధన్, మిర్యాల వెంకటేశ్వర్లు, సూరేపల్లి సూర్యనారాయణ, గుర్రం బిక్షపతి, గంజి శ్రీనివాస్, సూరేపల్లి సత్యనారాయణ, సంగిశెట్టి మనోహర్, పురుషోత్తం, సదానందం, గుర్రం దామోదర్, మిర్యాల గోవర్ధన్, రచ్చ దామోదర్, మిర్యాల వెంకటేశం, వనం దశరథ, సంగిశెట్టి నరసింహ, గంజి యాదగిరి, గుజరి యాదగిరి, గందూరి శ్రీను, గందూరి రమేష్, తాటి సాయి తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అగష్టు 19 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజా ఉద్యమంలా చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. నేను నా-మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సూర్యతేజ రైస్‌మిల్ అధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో 250 మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత,వర్గ వైష్యమ్యాలకతీతంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టి కాలుష్య రహిత మిర్యాల గూడ నియోజవర్గ స్థాపనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్



అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు పయిడిమర్రి నర్సింహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు చేస్తున్న వ్యక్తులను ఉరి తీయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త*

మహిళలపై దాడులు చేస్తూ అత్యాచారాలు, హత్యలు చేస్తున్న మానవ మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరంమల్లీశ్వరి అన్నారు. సోమవారం కల్‌కత్తాలో మహిళ వైద్యురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు మహిళలపై అత్యాచారాలను నిరోధించలేకపోతున్నారని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు నిరోధించడానికి కేసుల పురోగతి కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా వెంటనే శిక్షలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కోశాధికారి కస్తాల వీరబాబు, మహిళ సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు దేవరం సుజాత, మహిళ నాయకులు పశ్య పిచ్చమ్మ, షేక్




మీరాబి, షేక్ రేష్మ, వడ్లాణపు పుల్లమ్మ, జనిగ వెంకటమ్మ, షేక్ పర్వీన్, నాగలక్ష్మి, రేష్మ,శైలజ, నరేష్, రాజేష్, రామకృష్ణ, సీతమ్మ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థుల సమక్షంలో రక్షా బంధన్ వేడుకలు

*చౌటుప్పల్, ఆగష్టు 19 ప్రభాతవార్త*

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా గాంధీ వసతి గృహాల్లోని బాలికల సమక్షంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాఖీ పౌర్ణమి వేడుకలను సోమవారం ఘణంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఆశ్రమ, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలను నిర్మించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రేరు ప్రతిష్టలు కలిగిన గురుకులాలను నమ్ముకుని తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలల్లో చేర్పించారని, వారు వసతి గృహాల్లో సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే నాణ్యమైన విద్యను అభ్యసించడం సాధ్యమౌతుందన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అన్ని వసతులతో కూడిన భవనాల నిర్మాణం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కస్తూరిబా పాఠశాలలో రాత్రి వేళల్లో ఆక తాయిల వల్ల ఇబ్బందిగా ఉందని విద్యార్థినీలు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన సిఐతో మాట్లాడి ఎలాంటి ఆకతాయిలతో ఇబ్బంది లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల ముందు కాళీ స్థలంలకు ఫినిషింగ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణ, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, ఉబ్బు వెంక టయ్య, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కాంగ్రెస్ నాయ కులు పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, చింతల సాయిలు, ఎండి.అన్నుబాయి తదితరులున్నారు.





# నింధితులను కఠినంగా శిక్షించాలి

## -దళిత, గిరిజన సంఘాల డిమాండ్-అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

కలకత్తలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత గిరిజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దేశంలో మహిళల పట్ల, హింస, అత్యాచారాలు, హత్యఉ ఆగడం లేదని, ఎలాంటి సంఘటనలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలం అవుతున్నారని ఆయా సంఘాల నాయకులు అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు, దళితులకకు, గిరిజనులకు, పిల్లలకు అన్ని చోట్ల ప్రత్యేక రక్షణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, రాష్ట్ర కన్వీనర్ సిర్పంగా శివలింగం, బాణోత్ భాస్కర్ నాయక్, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ధీరవత్ రాజు నాయక్, బండారు శివశంకర్, కోళ్ల జహాంగీర్, యువ నాయకుడు అందే సాయి, గోపే బాబు మాదిగ, బుక్య నర్సింహా నాయక్, భుక్య సంతోష్ నాయక్, మహేందర్ నాయక్; ఎలిగే రమేష్, ముడవత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్‌సిపిఎస్‌ఈయు అధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, అగష్టు 19 ప్రభాతవార్త*



నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారధి, ఉద్యోగుల పక్షపాతి ప్రొఫెసర్ కోదండరాంనుటిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ అధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినఅనంతరం ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు. సన్మానించిన వారిలో రాష్ట్ర కోశాధికారి నరేష గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్శన్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, రాష్ట్ర అసోసియేట్ పంకజ్‌రెడ్డి, శిరందాసు రాందాస్, చర్ల శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌చారిలున్నారు.

# ఉచిత వైద్య అరోగ్య శిబివరాలను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, అగష్టు 19 ప్రభాతవార్త*



ఉచిత అరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నాగేశ్వర్‌రావు అన్నారు. బిసి యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకల మురళీయాదవ్ సహకారంతో మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ స్వచ్చందంగా వైద్య శిబిరాలను నిర్వ హించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం మురళీ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు , వైరల్ ఫీవర్స్ రావడంతో ముందస్తుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 250మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రాములు, చిలుకల శ్రీను, రామ్, చెనగాని విజయ్, చిలుకల గంగారాజు,మంద ఏసు, ఏర్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చెయ్యాలి

## -రైతు బరోసా వెంటనే రైతుల ఖాతల్లో జమ చెయ్యాలి: సీపీఎం

*మోత్కూర్ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఏలాంటి షరతులు లేకుండా పట్టా పాసుబుక్కు కలిగిన రైతులందరికీ రుణమాఫీతో పాటు, రైతు భరోసా కూడా, రైతుల ఖాతాల్లో జమ చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూర్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, సైదులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కుంగ్ ఫు కరాటే తైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించి పెండెం అఖిల

తుర్కపల్లి ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్‌లో టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 4వ జాతీయ స్థాయి కుంగ్ ఫు కకరాటే తైక్వాండో పోటీలను నిర్వహి ంచారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి 2000 మంది కుంగ్ ఫు కరాటే తైక్వాండో క్రీడాకారులు హాజరై కటాస్ స్పారింగ్ వెపన్స్ విభాగంలో పోటీల్లో తలబడ్డారు. ఈ పోటీల్లో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ భువనగిరిలో 8వ తరగతి చదువుతున్న తుర్కపల్లి మండల కేంద్రానికి పెండెం అఖిల ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గోల్డ్ మెడల్; షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇప్పుడు విద్యార్థులకు, యువతిలకు ఈ యొక్క కుంగ్ ఫు కరాటే మార్షల్ ఆర్ట్స్ చాలా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు ఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం సెల్ఫ్ డిఫెన్సన అలవర్చుకుంటారని తెలిపారు. ఈ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన పెండం అఖిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తుర్కపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు అభినందించారు. రాబోవు కాలంలో మరిన్ని మెడల్స్ సాధించి జిల్లాకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.



## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సత్కారం చేశారు. ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు బీరు శ్రీనివాసులు, సీనియర్ ఫోటోగ్రాఫర్ రాజులకు చేనేత శాలువాలతో సత్కరించారు. ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలని ఈ సందర్భంగా జర్నలిస్టులు కోరారు. రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల నర్సింలు, గౌరవాధ్యక్షులు పెంట రమేష్, కార్యదర్శి చిన్నం బాలరాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రాత్రి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి కులాహలం నెలకొంది. వీరిద్ధ గ్రామాల నుండి అక్క చెల్లెలు రాజాపేట మండలానికి తమ సోదరులకు రాఖీ కట్టేందుకు రాగా, మండలంలోని మహిళలు ఇతర ప్రాంతాలలోని తన సోదరులకు రక్షను కట్టేందుకు వెళ్లారు. పలు వ్యాపార దుకాణ యజమానులు ప్రత్యేక టెంట్లు వేసి రాఖీలను విక్రయించారు. రాఖీ పండుగ వేడుకల ప్రాశస్త్యాన్ని రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.

## తుర్కపల్లి మండలంలో ఘనంగా రాఖీ పండుగ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సోమవారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. సృష్టిలో ఎన్ని బంధాలు ఉన్న రక్తం పంచుకుపుట్టిన అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల బంధం అమూల్యమైన బంధం, అపురూపమైన బంధామన్ని తెలియజేస్తూ అక్క చెల్లెలు, అన్నా తమ్ములకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుణ్యదంపతుల పేరున 20 వేల రూపాయల బహుకరణ

పెన్‌పహాడ్,19ఆగష్టు,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కామ్రేడ్ ధనియాకుల గురువయ్య లక్ష్మమ్మ పుణ్యదంపతుల పేరుమీద వారి జ్ఞాపకార్థం కుమారులు దనియాకుల వెంకటేశ్వర్లు,దనియాకుల శ్రీనివాస్‌లు మునగాల ,పెన్‌పహాడ్ మండలంలో ప్రసిద్ధి గావించిన నేలమర్రి గ్రామ బ్యాండ్ మేళం టీమ్‌కు 20వేల రూపాయల ఖరీదుగల బ్యాండ్ మేళ సంబందిత పరికరాలు,డ్రెస్‌లు బహుకరించారు.ఈ సందర్భంగా వారు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## శివ మార్కండేయ దేవాలయ ట్రస్ట్‌లో గాయత్రీ దారణ

మోత్కూర్ ప్రభాతవార్త:



శ్రావణ సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలు పద్మ పురహితుల పూజతో గాయత్రి(జంధ్యాలు) కార్యక్రమం శివ మార్కండేయ్య దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాసికంటి లక్ష్మీ నరసయ్య, ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, మున్సిపాలిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు, ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బంటుగూడెంలో విద్యుత్తు షాక్ గురై ఇద్దరు మహిళలకు గాయాలు

**-తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన గౌట లక్ష్మణ్**

**-బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రిలో చేరిక**

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మధిర గ్రామమైన బంటు గూడెంలో సోమవారం ఇద్దరు మహిళలు కర్రే స్వరూప, మచ్చ శారధలకు విద్యుత్తు షాక్ గురై గాయాల పాలయ్యారు. దండెంపై బట్టలు అరవేసే క్రమంలో విద్యుత్ షాక్ తగలగా చేతులకు వారికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రాజాపేటకు చెందిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె ల్మోణ్ తన సొంత వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తూ మార్గమధ్యంలో బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్‌లో ఎక్కించారు. వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. షాక్‌లో ఉన్న మచ్చ శారదను మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. తక్షణ సాయం నిమిత్తం గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటె లక్ష్మణ్ రూ.5వేల సాయం అందించారు. ఆసుపత్రికి తరలించేందుకు మేడిశెట్టి సురేందర్, గొల్లేన నర్సింలు, కర్రే కనకయ్యలు వెంట ఉండి గౌటె లక్ష్మణ్‌కు సాయం చేశారు.

## మిర్యాలగూడ వార్త

## క్వార్టర్లను కేటాయించాలని వినతి

మిర్యాలగూడ, అగస్టు 19 ప్రభాతవార్త



నామ మాత్రపు ధరకు ఎన్నెస్పి క్వార్టర్లను తమకు సొంతం చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సిపిఐ మిర్యాలగూడ కార్యదర్శిమమ్మద్ సయ్యద్ అధ్వర్యంలో సిపిఐ శాసనసభ పక్షనేత కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రాన్ని ఇచ్చినట్లు సోమవారం మిర్యాలగూడలో తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న క్వార్టర్స్‌లో 40ఏళ్ల నుండి నివాసం ఉంటూ సొంత ఖర్చులతో మరమ్మతులుచేయిస్తూన్నామని పేర్కొన్నారు. ఏండ్ల తరబడిగా నివాసముంటున్న తమకే నామ మాత్రం ధరకు క్వార్టర్స్ సొంతం చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలనికోరారు. సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే సాంబశివరావు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మోహన్‌రెడ్డి, గంగాధర్, ముత్తిలింగం, అచ్చాలు, ఎం.రాజారత్నం, అమ్‌అద్మీ పార్టీ జిల్లా నాయకులు కుతుబుద్దీన్, బిక్షం, మురళీ, భాస్కర్, లక్ష్మిలున్నారు.

## చెన్నకేశవస్వామి అలయంలో చోరీ

మిర్యాలగూడ, అగస్టు 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి అలయంలో ఉన్న శివాల యంలోఅ దివారం రాత్రి చోరీ జరిగింది. సోమవారం ఉదయం గుడితెరిచేందుకు పూజారిమనీష్‌గౌతమ్ వెళ్లగా తాళం తెరిచి ఉందని, బీరువాలోదాచి ఉంచిన ఒన్‌గ్రామ్ గోల్డ్, వెండితో సహా కొన్ని చీరలు, రూ.15వేలు విలువ చేసే నాలుగు గుడిగంటలు దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు.

## దొంగ రిమాండ్

నేరేడుచర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో దొంగతనానికి పాల ్పడిన దొంగను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీం ద్రనాయక్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన అంతని గోపి అనంతగిరి మండలం శాంతినగర్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసు ్తన్నాడు. 2023 సంవత్సరం సెప్టెంబర్ 15న రాత్రి సమయంలో మేడారం గ్రామంలో ఇంటిలో నిద్రిస్తున్న నెమలితోక సొడమ్మ మెడలోనుంచి గోపి రెండు తులాల బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అదేరోజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చిలుకూరు మండలం పోలేనిగూడెంలో 2022 మే 5వ తేది నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి 2 తులాల బంగారు గొలుసును దొంగలించినట్లు తెలిపారు. దొంగతనం చేసిన సొత్తును నేరేడుచర్లలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద ్ద నుంచి 2 కేసులకు సంబందించి 40 గ్రాముల బరువుగల రెండు గొలుసులు స్వాధీనపరుచుకొని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. ఇతనిపై మునగాల, సూర్యాపేట రూరల్, చివ్వేంల, మోతె, నడిగూడెం, చిలుకూరు, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నట్లు తెలిపారు.

# మోహితపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

నూతనకల్,19ఆగష్టు,ప్రభాతవార్త:

జూనియర్ డాక్టర్ మోహితపై అత్యాచారం,హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు ,పులును సుజాతలు డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని శిల్పకుంట్ల మెయిన్‌రోడ్‌లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగష్టు 9వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆర్టికల్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మోహితను తోటి డాక్టర్లు హత్యాచారం చేసి హత్య చేయడం ధారుణమని, వారిని కోర్టు కఠినంగా శిక్షించాలని కోరారు.అదేవిధంగా మహిళకు రక్షణ చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయసుధ,సుగుణమ్మ, వెంకటయ్య, లింగమ్మ, రామతార సోమక్క,వెంకటయ్య, మల్లయ్య, వెంకటయ్య, మైసూరు సత్తయ్య, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.





# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

తిరుమలగిరి,19ఆగష్టు,ప్రభాతవార్త:



దైవ దర్శనానికి వచ్చి వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం బండమీది తండాకు చెందిన ముడావత్ బాలు (43) మద్యానికి బానిసై మానసిక పరిస్థితి బాగాలేనందున అతనిని కుటుంబ సభ్యులు పలు చోట్ల చూపించినా అతని ఆరోగ్య స్థితిలో ఎలాంటి మార్పురాలేదు. దీంతో అతని భార్య ముడావత్ తారతో మండలంలోని అప్పలమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సీత్యాతండాలో గల ఆంజనేయస్వామి గుడి దర్శనం నిమిత్తం వచ్చాడు.అదే క్రమంలో ఆదివారం రాత్రి 10 గంటలకు మూత్ర విసర్జనకు బయటికి వెళ్లిన అతను ఎంతకీ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికిన భార్య ఆంజనేయస్వామి గుడి సమీపంలోని చెట్టుకు బాలు తన లుంగీతో ఉరేసుకుని మరణించినట్లు గుర్తించారన్నారు.సోమవారం ఘటన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పంచనామా నిర్వహించారు. మృతుడి భార్య తారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్ననట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.

# ఘనంగా రక్షాబంధన్

పెన్‌పహాడ్,19ఆగష్టు,ప్రభాతవార్త:



సోదరభావానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగనను సోమవారం మండలంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అక్క చెల్లెళ్లు అన్నదమ్ముళ్లకు రాఖీలను కట్టి వారిపై తమ ప్రేమను వెల్లడి చేసుకున్నారు.వివాహాలు అయిన మహిళలు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టడానికి గ్రామాలకు విచ్చే యడంతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.చిన్న పెద్ద తార తమ్యంలేకుండా రాఖీ పండుగను ప్రేమానురాగాలతో జరుపుకున్నారు.రాఖీలు కట్టిన మహిళలు వారి సోదరులకు స్వీట్లు అందించి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఒకరికొకరు ఆశీర్వాదాలను అంది ంచుకున్నారు.అంతకుముందు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో అన్నదమ్ముల కోసం అక్క చెల్లెలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ బంధం కలకాలం నిలిచి ఉండాలని కోరుకున్నారు.

# బహుజన వీరుడికి ఘన నివాళి

మోతె,19ఆగష్టు,ప్రభాతవార్త:



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమకారుడు బొడ్డు సాలయ్య గౌడ్,హరికృష్ణ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షబంధన్ వేడుకలు

తిరుమలగిరి,19ఆగష్టు,ప్రభాతవార్త:



సోదరీ సోదరుల ఆత్మీయ అనుబంధం,ప్రేమానురాగాలు,మమతలకు గుర్తుగా జరుపుకునే రాఖీ పౌర్ణమి(రక్షాబంధన్ ) వేడుకలను మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఆడపడుచుల రాకతో పండుగ వాతావరణం నెలకొన్నది.పుట్టింటి ప్రేమను పంచుతూ ఆత్మీయ అభిమానం,భరోసా తమపై ఉండాలని సోదరులను దీవించడంతోపాటు, పుట్టినిల్లు కలకాలం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ,అష్టైశ్వర్యాలు ,పాడిపంటలతో చల్లగా ఉండాలని ఆడపడుచులు దీవెనలు అందించారు.రాఖీ పౌర్ణమి వేడుకలకు వేద పండితులు నిర్దిష్ట ముహూర్తాలను నిర్దేశించినప్పటికీ రోజంతా ఈ వేడక అసాంతం కొనసాగింది.చిన్న పెద్ద వయోబేధం లేకుండా అందరూ వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించుకున్నారు.

# కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి శవం లభ్యం

పెన్‌పహాడ్,19ఆగష్టు,ప్రభాతవార్త:



నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి శవం లభ్యమైన సంఘటన మండల పరిధిలోని దోసపహాడ్ వద్ద కాలువలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండకు చెందిన తడకమళ్ల సాయికుమార్(28)అనే వ్యక్తి ఆన్‌లైన్ బెట్టింగ్ చేస్తూ 2 కోట్ల అప్పులు చేసి అట్టి అప్పులు తీర్చలేక ఈ నెల 17వ ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో చేసి హాలియా చెక్‌పోస్ట్ 14వ మైలురాయి వద్ద సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో దూకి మరణించగా, నీటి ప్రవాహానికి కొట్టుకుంటూ దోసపహాడ్ సాగర్ కాలువలో శవం అయి ఉన్నాడని తెలిపారు.మృతుని సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు తెలిపారు.

# అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

మోతె,19ఆగష్టు,ప్రభాతవార్త:



శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుం టారు. సోమవారం మండల కేంద్ర ంతోపాటు మండలంలోని పలు గ్రా మాలలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్ల అక్కా చెల్లెళ్లు వచ్చి సోదరులకు రాఖీ కట్టి వారి అనుబంధాన్ని చాటుకున్నారు.గ్రామాల్లో ఆడ పడుచుల రాకతో సందడి నెలకొంది.

# తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపేదే రక్షాబంధన్

నూతనకల్,19ఆగష్టు,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రక్షబంధన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగను ఆడపడుచులు తమ రక్తంపంచుకు పుట్టిన సోదరులకు సోదరభావనలతో రాఖీ కడుతూ తమ ఆత్మీయ బంధాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ ఛైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపేది రక్షాబంధన్ మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు, మహిళలు వేడుకలను నిర్వహించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

నేరేడుచర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దీర్ఘకాలంగా ఫొటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూ ఫొటోగ్రఫీపై అభిరుచితో విశిష్ట సేవలు అందిస్తున్న ఫొటోగ్రాఫర్లు శ్రీనివాసచారి, వంగ బుచ్చిబాబు, చందమల్ల చరణ్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ ఛైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ ఛైర్మన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి జి.సైదిరెడ్డి, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి, అబ్రహం, మనోహర్, వెంకన్న, ఉపేందర్, వినోద్, రాజేష్, సందీప్ తదితరులుపాల్గొన్నారు.

# శ్రీనివాస్‌రెడ్డి మృతి పట్ల పలువురి సంతాపం

తిరుమలగిరి,19ఆగష్టు,ప్రభాతవార్త:



మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి(48) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి మాజి ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి,తదితరులు వేరువేరుగా శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అదేవిధంగా ఆయన ఆకస్మిక మృతిపట్ల ఫాక్స మాజి ఛైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజి ఎంపిటిసి మండడి కవిత, రమణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కసగంటి మారయ్య,అమరేందర్‌రెడ్డి, జానయ్య,తదితరులుసంతాపాన్ని వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి భార్య హారిక, ఒక కుమారుడు ఉన్నారు.

# అనంతారంలో వినూత్న రీతిలో వృక్షా బంధన్

పెన్‌పహాడ్,19ఆగష్టు,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సిజిఆర్ ఆదేశానుసారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో సోమవారం వృక్షా బంధన్ నిర్వహించారు.మేము చెట్టుకు రక్ష-చెట్టు మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతికి మనకు సంబంధం ,మొక్కల గురించి అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్,జినుకల నాగార్జున,వరందాములు,సైదులు,గోవర్ధన్,శ్రీకాంత్, మహేష్,శ్రీను,నాగయ్య,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కరాటే పోటీలలో మోత్కూరు విద్యార్థుల ప్రతిభ



మోత్కూర్ ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా జీఎస్ఆర్ గార్డెన్‌లో టైగర్ కుంగ్ ఫూ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు మోత్కూరు పట్టణానికి చెందిన స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డు విద్యార్థులు పాల్గొని అనేక గోల్డ్, సిల్వర్, బ్రాంజి మెడల్స్ సాధించారిన సీనియర్ కరాటే మాస్టర్ అనెపు వెంకట్ తెలిపారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో ఎస్. చైతన్య గోల్డ్ మెడల్, డి.అశ్విత్ సిల్వర్ మెడల్, ఎస్.చరణ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. అలాగే బ్రౌన్ బెల్ట్ కటా విభాగంలో ఎం.సిరివెన్నెల సిల్వర్ మెడల్, బి.రేణు శ్రీ బ్రాంజి మెడల్ సాధించారు. అబ్బాయిల బ్రౌన్ బెల్ట్ కటా విభాంలో ఎం.సాయికుమార్, బి.శ్రీమాన్, జె.శివకుమార్ బ్రాంజి మెడల్ సాధించారు. బ్లూ బెల్ట్ కటా విభాగంలో వి.అస్మిత సిల్వర్ మెడల్, వి.హాసిని బ్రాంజ్ మెడల్, ఎం.అద్వైత బ్రాంజి మెడల్, ఎస్.వైష్ణవి బ్రాంజి మెడల్ సాధించారు. గ్రీన్ బెల్ట్ విభాగంలో కటా విభాగంలో ఏం.విమల శ్రీ సిల్వర్ మెడల్, సిహెచ్.వీణ బ్రాంజి మేడల్, ఆర్.యశస్వి బ్రాంజి మెడల్ సాధించారు. పర్పుల్ బెల్టు కటా విభాగంలో ఎండి.ఇషాన్, ఎన్.చక్రవర్ధన్ గౌడ్, మమనుతేజ్, పి.సంజయ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు అభినందించారు.

# చెరువు కుంటను తలపిస్తున్న మోత్కూర్ మెయిన్ రోడ్డు



మోత్కూర్ ప్రభాతవార్త:

కొంచెం వర్షం పడితే చాలు మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు చెరువును కుంట తలపిస్తున్నాయని, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంచెం వర్షం పడిన మెయిన్ రోడ్డుపై నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సోమవారం సాయంత్రం కురిసి కొద్దిపాటి వర్షానికి ప్రయాణికులు, పట్టణ ప్రజలు రోడ్డుపై నడవలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు కాదు కదా కనీసం చేరువైన కుంట అయినా కట్ట కట్టపై నడవచ్చని, అలాంటిది రోడ్డుకు ఇరువైపులా నడవ లేకుండా టూవీలర్లకు, బస్సులు, కార్లు కూడా తీవ్ర అంతరాయం కలుగుతుంది. స్టేట్ బ్యాంక్ ప్రాంతం వద్ద చెప్పలేనటువంటి, వర్ణించలేనటువంటి భయానక పరిస్థితి ఏర్పడింది. కనీసం పాలకులైన, అధికారులైన అర్థం చేసుకొని తొందరగా డ్రైనేజీలు పూ చేసి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గంలో ఘనంగా రాఖీ వేడుకలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాలలో వివిధ గ్రామాలలో సోమవారం ఘనంగా రాఖీ పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. అనా ౧ చెల్లే అక్క తమ్ముడు అను బంధాలను ఈ రాఖీ పండుగతో బంధాన్ని ఎంతోగానో ప్రేమించుకుంటారు. తిరుమలగిరి ఎక్స్ రోడ్‌లో ఆదివారం సాయంత్రం నుండే రాఖీ సెంటర్‌లలో రాఖీలు అమ్మకాలు జోరుగా వ్యాపారులు వ్యాపారం చేసుకున్నారు. ఇదే కాకుండా సోమవారం తెల్లవారు జామునుండే బస్సుల్లో క్రూజర్లు కిటకిటలాడుతూ హైదరాబాదు నుండి పల్లెటూర్లకు, ఇతర గ్రామాలకు, హైదరాబాదుకు అన్న చెల్లెలు, చెల్లె తమ్ములను కలుసుకోవడానికి బారులు తీరారు. తిరుమలగిరి సెంటర్‌లో ఏ బస్సు చూసిన ఫుట్ బోర్డ్ ప్రయాణంతో బస్సుల నిండుగా పోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్నప్పటికీ గమ్యాన్ని చేరుకోవాలని అన్న చెల్లె అనుబంధాన్ని ఎవ్వరూ ఎన్ని ఇబ్బందులు ఉన్నా లెక్కచేయకుండా బస్సులలో ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేసి రాఖీలు కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ కట్టిన తర్వాత అన్న తమ్ముడు ఇచ్చిన ఆదిత్యాన్ని స్వీకరించి అన్నాతమ్ముణ్ణి ఆడపడుచు దీవించి ఆ దీవెనలను అందుకున్న అన్నదమ్ములు ఎంతో ఆనందంగా ఉందని పలువురు ప్రభాతవార్తకు తెలిపారు. ఇలాంటి అన్నాచెల్లెళ్ల అనుబంధం అయిన రాఖీ పండుగ ప్రతి ఒక్కరు అన్నా చెల్లెలు జరుపుకోవాలని పలువురు అన్నా చెల్లెలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన తన సోదరి


తిరుమలగిరి ప్రభాతవార్త:

రక్షా బంధన్ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్‌కు హైదరాబాద్ పట్టణంలోని తన నివాసంలో వారి సోదరి జ్యోతి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్పర్సన్

తిరుమలగిరి ప్రభాతవార్త:



రక్షా బందన్ పండుగను పురస్కరించుకొని తుంగతుర్తి శాస నసభ్యులు మందుల సామేల్‌కు హైదరాబాద్ ప ట్టణంలోని తన నివాసంలో రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమలగిరి శాగంటి అనసూయ రాములు ఆమె వెంట కౌన్సిలర్స్ రేణుక శ్రీలత, ప్రియాలత సరిత తదితరులు పాల్గొన్నారు.

## ధరణి తప్పిదం వల్ల ఒకరి భూమి ఇంకొకరి పేరిట ఎక్కించారు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

ధరణి తప్పిదం వల్ల ఒకరి భూమి ఇంకొకరికి ఎక్కించారని మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు గుండుగ జోసెఫ్ అన్నారు. గోవిందపురంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయయన మాట్లాడుతూ.. మండలంలోని కంచనపెల్లి శివారులో సరేన నెం.482లో మూడెకరాల భూమిని 2022లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని అన్నారు. అదే సర్వే నెంబర్‌లో బోరంపేట బాలకృష్ణకి 2.24 భూమి ఉండగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి తప్పిదం వల్ల బాలకృష్ణ పేరున ఉన్న 2.24 భూమి కంచనపెల్లి గ్రామానికి బావరోజు దుర్గచారి పేరు మీద



నమోదు చేశారు. ఇదే భూమిని చిప్పలపల్లి మహేందర్ పట్టాదారునికి డబ్బుల ఆశ చూపించి తన సరిహద్దుల తోట్టే రిజిస్ట్రేషన్ చేయించుకొని తన భూమి ఆక్రమించేందుకు కుట్ర పడుతున్నారని ఆరోపించారు.

## తుంగతుర్తి వార్త

## మందకృష్ణ మాదిగను కలిసిన ఎంఈఎఫ్ నేతలు

తిరుమలగిరి ప్రభాతవార్త:



ఎస్సీ రిజర్వేషన్ల వర్గకరణ సాధనకై మూడు దశాబ్దాలు పాలక ప్రభుతాప్లపై అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించిన ఉద్యమాల వీరుడు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగను ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులోని తన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు, మల్లెపాక వెంకన్న, జాన్ విల్సన్ మాదిగ, గట్టు మల్లయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో ఫోటోగ్రఫీ దినోత్సవం

తిరుమలగిరి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ ఠాకూరే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానికక ఎస్సై సురేష్‌ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి లాలు, సీనియర్ ఫోటో గ్రాఫర్లు సురుగూరి శ్రీనివాస్, కిష్టునాయక్, సుధీర్, భాస్కర్, గంగాధర్, అశోక్, నరేష్, శ్యామ్, అజ్జు శ్రీనివాస్, జియా తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త బందు విజయవంతం చేయండి

తిరుమలగిరి ప్రభాతవార్త:

రేపు జరిగే దేశవ్యాప్త బంధును విజయవంతం చేయాలని మున్సిపాలిటీ మాల మహానడు అధన్యక్షులు గంటల లక్ష్మణ్ మాలలకు పిలుపునిచ్చారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దళితులని రాజ్యాధికారము నుండి దూరం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని, అంబేద్కర్ వాదులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్లలో బందును శాంతియుతంగా నిర్వమించామని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గంట సందీప్, కార్యవర్గ సభ్యులు గంట సంపత్, మాల నాయకులు కాటమల్ల మాణిక్యరావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, సాల్మన్, నాగార్జున్, రవి, బాబు పాల్గొన్నారు.



# సాటి వారి పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలి

### - బిషప్ కరణం ధమన్ కుమార్

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 19 ప్రభాతవార్త




క్యాథలిక్ విశ్వాసులు తమ పొరుగువారి పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న సాటి వారిపట్ల ఆదరణ చూపాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా మేత్రాసనం బిషప్ కరణం ధమన్‌కుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిషప్ ధమన్‌కుమార్‌కి మేళతాళాలతో క్యాథలిక్ సోదర, సోదరీమణులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రపంచంలో నేడు ఎక్కడ చూసినా మనుషులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పరితపిస్తున్నారని, హింసావాదం పెరిగిపోతుందని అన్నారు.ఇది మనిషి పతనానికి దారి తీస్తుందని తెలిపారు. క్యాథలిక్ విశ్వాసులు క్రీస్తునందు భయభక్తులు కలిగి జీవించాలని, తిరు సభ నియమాలను పాటించాలని, జపమాలను పఠించాలని తెలిపారు. తమకున్న దానిలో పొరుగు వారికి సహాయం చేయాలని సూచించారు. తదనంతరం దివ్యపూజ బలి సమర్పణ గావించారు. అం దరికీ ప్రసాదాన్ని అందించారు. హుజూర్‌నగర్ విచారణ పరిధిలో గల క్యాథలిక్ కుటుంబాలకు ఫీస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మరయ్య, సెయింట్ ఇగ్నీషియస్ సిస్టర్స్, వివిధ చర్చిల ఫాదర్లు, క్యాథలిక్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నేరేడుచర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త





నేరేడుచర్లలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా వేద మంత్రాలతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం చేశారు. ఈనెల 17 నుండి ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలలో చివరి రోజైన నేడు వేద పండితులు ఇరువంటి వెంకటరవ ణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్న వట్ల కిశోర్‌శర్మల ఆధ్వర్యంలో శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహ మాలికాపూరోత్తమ సమేత శ్రీఅయ్యప్పస్వామి కీర్తి ధ్వజ ప్రతిష్టను మేళతాళాలతో , వేద మంత్రాల మధ్య సంప్రదాయ సిద్ధంగా ప్రతిష్ట ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు, బంధు వులు, పరిసర మండలాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై స్వామి అయ్యప్ప భజనలతో నామస్మరణలతో ఆలయ పరిసర ప్రాంతం మార్మోగి ంది. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఎస్ఐ రవీంద్రనాయక్‌ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, కొణతం చిన వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, యరవ సురేష్, దుర్గారావు, చిన్నపల్లి శ్రీనివాస్, ఐల శ్రీను, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, యడవెల్లి సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణచంద్రారెడ్డితదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సాంప్రదాయ సిద్ధంగా రాఖీ పండుగ

నేరేడుచర్ల ఆగష్టు 19 ప్రభాతవార్త



అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పండుగను సోమవారం నేరేడుచర్ల పట్టణం, మండలంలో అత్యంత సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. సుదూరప్రాంతం నుంచి వచ్చి అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి అన్నా తమ్ముళ్లు ఇచ్చిన కానుకలను స్వీకరించారు. స్థానిక శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో నేడు ధ్వజ స్తంభ ప్రతిష్ట, రాఖీ పౌర్ణమి ఒకేరోజు రావడంతో ఆడపడుచులు రాగా గృహాలన్నీ సందడిగా కనిపించాయి. రాఖీ సందర్భంగా తమ తోబుట్టువులను కలుసుకొని రాఖీ కట్టడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇంటింటా సోదరీ సోదరులు ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

మేళ్లచెరువు ఆగష్టు 19 ప్రభాతవార్త



మండలకేం ద్రమైన మేళ్లచెరువులోని అన్ని గ్రామాలలో శ్రావణ సోమవారం జంధ్యాల పౌర్ణమి, రాఖీ పౌర్ణమి సందర్భంగా తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపే పవి త్ర కార్యక్ర మాన్ని ఇంటింటా సోదరీ సోదరులు రక్షాబ ంధన్ వేడుకలను ఉత్సా హభరితంగా జరుపుకున్నారు. గ్రామ గ్రామాన వాడ వాడనా ప్రతి ఇంటిలో అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి ప్రేమతో స్వీట్లను తినిపించి రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా సాంప్రదాయంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సోదరీ సోదరులతో కళకళలాడాయి. రక్షాబంధన్ వేడుకలను భారీ సంఖ్యలో మహిళలు పుట్టింటికి తరలి వచ్చి ప్రేమ ఆప్యాయతలతో రాఖీలు కట్టితమ ప్రేమలను పంచుకున్నారు.

## ఘనంగా విఖనస ఆచార్యుల జయంతి

మఠంపల్లి ఆగష్టు 19 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కొలువైన ఉన్న భృగు, ఆత్రి, కశ్యప, మరీచి, సమేత శ్రీవిఖనస ఆచార్యుల జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు సోమవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రావణ మాస శ్రావణ నక్షత్రం సింహలగ్నమందు శ్రీవిఖనస మహర్షి నైమిశారణ్యమునకు విచ్చేసి భక్తులకు మోక్షమునకు ప్రసాదించుటకు విగ్రహారాధన మార్గమును, దేవాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు. విఖనస మహర్షి అనుగ్రహించినదే వైఖానస ఆగ మనం, వైఖానస ఆగమనాన్ని అనుసరించి తిరుమల, ద్వారకా తిరుమల మొదలైన దివ్య దేశములన్నింటిలోను అర్చనాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వైఖా నసన ఆగమనాన్ని అనుసరించే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అర్చనాదులను జరిపిస్తుంటారు. అటువంటి మహనీయుడి మ హాముని సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి పుత్రుడైన విఖనస ఆచార్యుల జన్మదిన వేడుకలలో భాగంగా ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మే ల్కొలిపి విశేష ఆరాధనలు, అర్చనలను నిర్వహించారు. అనంతరం భృగు, ఆత్రి, కశ్యప, మరీచి సమేత శ్రీవిఖనస ఆచార్యుల వారికి విశేష స్నపన అనంతరం ఆ చార్య స్తోత్ర పఠనం, కల్పసూత్ర పఠనం, నీరాజన మంత్రపుష్పములు, దేవాలయ అర్చకులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, దేవాలయ అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## 25న గంగమ్మ జాతర

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త



ఈనెల 25న హుజూర్‌నగర్ పట్టణంలో యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ పెద్దమ్మ జాతర నిర్వహించేందుకు యాదవ పెద్దలు సోమవారం గుడి సమీపంలో సమావేశమై నిర్ణయించారు. శ్రావణ మాసంలో హుజూర్‌నగర్‌లో రంగ రంగ వైభవంగా జరిగే ముత్యాలమ్మ జాతరకు ముందుగా యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని యాదవ పెద్దలు తెలిపారు. యాదవ బంధుమిత్రులంతా జాతరలో పాల్గొని గంగమ్మ పండుగ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవుల పెద్ద గొల్ల జక్కుల నరేందర్, బొంబోతు వెంకయ్య, సారగొల్ల చక్రాల వెంకటేశ్వర్లు, జడ అంజి,జక్కుల ఉదయ్, మల్లయ్య, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల శంభయ్య, జక్కుల ఉదయ్, జక్కుల హరికృష్ణ, జక్కుల కొండలు, జక్కుల శ్రీనివాస్, బట్టు సత్యనారాయణ,బట్టు సోమయ్య, గొట్టె నాగరాజు, కొండలు, జయరాం, బుర్రా వెంకయ్య, కిరణ్, గొల్లగోపు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సులభ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు వాడుకలోకి తేవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 19 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్‌డీవో కార్యాలయం ప్రాంగణం వద్ద నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ ప్రజా మరుగుదొడ్లను వెంటనే వాడుకలోకి తేవాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ అన్నారు. ఈ విషయమై ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందించి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కోసం వచ్చే ప్రజలు, అధికారుల సౌకర్యార్థం 167వ జాతీయ రహదారికి సమీపంలో ఆర్డీవో కార్యాలయం ముందు భాగంలో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు సంవత్సరాలు గడిచినా ప్రారంభించకపోవడం వల్ల కార్యాలయాలకు వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు సోమగాని నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

## వైభవంగా హయగ్రీవ జయంతి ఉత్సవం

మేళ్లచెరువు ఆగష్టు 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేయున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ సోమవారం శ్రీహయగ్రీవ జయంతి ఉత్సవాల కార్యక్రమాలలో అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంజరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోవృష్ణ దర్శనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

కలియుగ బ్రహ్మాండ నాయకుడు, చతుర్దశ భువనాధీశుడు అయినటువంటి స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామివారికి సోమవారం వేకు జామున అర్చక స్వాములు సుప్రభాత సేవా మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన అనంతరం మహాలక్ష్మి అమ్మవారు 33 కోట్ల దేవతలు కొలువదీరిన గోవృష్ణ దర్శనం పురస్కరించుకొని, వెంకటేశ్వర స్వామి వారికి నిత్యారాధనలు చేస్తూ వేదమంత్రాలతో సువర్ణ బిందు తీర్ధమును బంగారు బావి నుండి తీసుకువచ్చి మాడవీధుల ప్రదక్షణలతో అర్చకులు మేళతాల మృదంగ మంగళ ధ్వనుల మధ్య పలు రకాల పూలదండలతో మాల సేవలను నిర్వహించారు. పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలతో లంకరించి మండపం నందు కొలువు తీర్చి స్వామివారి నిత్య



కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్నప్రసాద విత్తనాలు భాగంగా సోమవారం సుమారు నాలుగువేల మందికిపైగా భకక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ టీపీజేఏ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్ట్స్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు టీపీజేఏ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు కృష్ణానగర ఫణిదర్, గుజ్జ నరేష్, ప్రధాన కార్యదర్శి కోల్లోజు శివకుమార్, కోశాధికారి మోగిలిపాక కనుక రాజు,



సహాయ కార్యదర్శి ఎండీ.జాకీర్, ప్రచార కార్యదర్శి కర్రే గణేష్, సభ్యులు దేశ్ పాండ్ నరసింహ, కృపా నగరం అభిలాషు పాల్గొన్నారు.

## గుజరాత్ రాష్ట్రంలో పర్యటించిన జడ్పీ సీఈఓ బృందం

**భువనగిరి ప్రభాతవార్త:**

గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్ నగరంలో గ్రామీణ యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పర్యవేక్షణను యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈఓ బృందం సోమవారం సందర్శించారు. భారత దేశంలో ఉన్న జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా పరిషత్ సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల్లో సమర్థవంతమైన పంచాయతీ పాలన, కమ్యూనిటీ నాయకుల నాయకత్వం, నిర్వాహక నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి ఐదు జిల్లాల



బృందం పాల్గొంటే అందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ అధికారుల బృందం ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, పంచాయతీ రాజ్ మంత్రి శాఖ సంయుక్త కార్యదర్శి వికాస్ ఆనంద్, ఆనంద్ జిల్లా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ చౌదరిలను పోచంపల్లి శాలువాతో సత్కరించి, యాదగిరిగుట్ట దేవస్థానం ప్రసాదంను అందజేశారు. వారు పోచంపల్లి చేనేత శాలువా నాణ్యతను, నేత పని తీరును ప్రశంసించారు.

## జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను శిక్షించాలి

**మోటకొండూర్ ప్రభాతవార్త :**

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని, అందుకు నిదర్శనం ఇటీవల కలకత్తాలో జరిగిన సంఘటననే నిదర్శనం అని యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మంల కకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కోలాకత్తలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం జరిపి, హత్య చేసిన దుండగులపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈ సంఘటనపై సమగ్రమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరాఉ. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల



కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, బోళ్ల శ్రీనివాసు, బీరకాయల మల్లేశా, సూధగాని వెంకన్న, జీవకలపల్లి పాండు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఫోటో గ్రఫీ అభివృద్ధికి



ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండల ఫోటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు ధ్యానబోయిన రమేష్, తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ల సంక్షేమ సంఘం మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఏశాల శారదాలు మాట్లాడుతూ.. ఒక క్షణాన్ని మదురమైన జ్ఞాపకాంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్‌లు ఏశాల కృష్ణ, పబ్బోజు సురేందర్; ఉద్దిప్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల పై చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

**కొత్తగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22 న హైదరాబాద్ లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కొత్తగూడ,గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.వంద రోజుల్లో నాలుగు వందల ఇరవై సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి కొన్నిటిని మాత్రమే అడపా దడపా అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పబ్బం గడుపుతుందని ఆయన అన్నారు.మహిళలకు ఉచిత బస్ సౌకరంతోపాటు వారికి ఇస్తామన్నా రూ.2500 లను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని,అదేవిధంగా పోడు భూములకు పట్టాలు గిరిజన గిరిజనేతలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కేసిఆర్ ఇచ్చిన రూ.2000 పించన్ ను 4000లకు పెంచుతామని హామీ ఇవ్వడం తప్ప నేటికి అది అమలు చేయక వృద్ధులు,వితంతులు,వికలాంగులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు

## యాదాద్రి భువనగిరి వార్త

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

**ఆలేరు ప్రభాతవార్త:**



ప్రపంచ ఫోటోగ్రఫీ 185 దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని సోమవారం పట్టణ కకేంద్రంలో ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు రాయపురం నర్సింహులు ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణ ముందు జోకాస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. అసలు ఫోటో అనేది లేకపోయి ఉంటే మన ముందు తరాల జీవన విధానం, వారి చరిత్ర చూసేవాళ్ళం కాదు అని అందుకే ఫోటో అనేది మనుషుల జీవితాలలో ఓ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల లింగం, ఇప్పకాయల ప్రభాకర్, కొల నరేష్, సీసా రాజేష్, శనిగరం శ్రీనివాస్, రాయపురం శ్రీనివాస్, శేఖర్, భాస్కర్,, శ్రీకాంత్, శివ, ఉదయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సంతోషిమాత పుట్టినరోజు వేడుకలు

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



పట్టణంలోని ఖిల్లా నగర్‌లో గల శ్రీ సంతోషిమాత దేవాలయంలో సోమవారం సంతోషిమాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంభాభిషేకం, పాలాభిషేకం, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక కుంకుమార్చన, మూలమంత్రం ఆవాహనం, రుద్రహోమం, పూర్ణాహుతి మంగళ హారతి మంత్ర పుష్పం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో సంతోషిమాత దేవాలయ ప్రధాన పూజారి మణిశర్మ, ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీ వెంకటేశ్వర ఆచార్యులు, మాజీ చైర్మన్ తాడూరు చంద్రయ్య, నరాల శంకర్, రామాంజనేయులు, అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

## భోజన వసతి కల్పించిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఉపేందర్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన మదర్ డైరీ ఉద్యోగి సట్టు కనికేశ మృతి చెందగా ఆదివారం రాత్రి దహన సంస్కారాల అనంతరం కుటుంబ సభ్యులకు బంధువులకు పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు ఉపేందర్ తండ్రి పుల్లూరి నాగభూషణం జ్ఞాపకార్థం భోజన వసతి కల్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లూరు ఉపేందర్ దాతృత్వం సేవ పట్ల పలువురు అభినందించారు.

## చందుర్తిలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చందుర్తి మండల కేంద్రంలో మండల ఛాయచిత్ర ఫొటో, వీడియో గ్రాఫర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో వివిధ పార్టీల నేతలు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం కెమరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, బత్తుల కమలాకర్, మోతే రాములు, ఫొటోగ్రాఫర్ సంఘం మండల అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి తాటికొండ నరేష్, కోశాధికారి ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి మహిపాల్, సంఘ సభ్యులున్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా



జరిగాయి. మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో కలిసి హాజరయ్యారు. విద్యార్థినీలు పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆత్మీయ అన్నా చెల్లెళ్ల బంధాలను విద్యార్థులకు వివరిస్తూ, విద్యార్థులతో వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను నియోజక వర్గంలోని ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరీ మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సోదరీతో రాఖీ కట్టించుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా పట్టణంలో బస్టాండ్, షాపింగ్ ఏరియాలో మహిళలతో కిటకిటలాడాయి.



## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

**- భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు**

**- స్వామివారిని దర్శించుకున్న 30వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం భక్తులతో జనసంద్రంగా మారింది. శ్రావణ సోమవారం కావడంతో వివిధ



ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు పవిత్ర ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి



దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. 30వేల పై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

**శ్రావణ సోమవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు...**

శ్రావణ సోమవారం సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు గావించారు. స్వామివారి కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు.

## శాస్త్రోక్తంగా రాజన్న ఆలయంలో యజ్ఞోపవీత దారణ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారం యజ్ఞోపవీత దారణ కార్యక్రమం శాస్త్రోక్తంగా



జరిగింది. దాదాపు 100 మంది అర్చకులు మహా మండపంలో కూర్చొని యజ్ఞోపవీత దారణ నిర్వహించారు. ఆలయంలోని నాగిరెడ్డి మండపంలో గణపతి మహా హోమం నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవీతాలను అనువంశిక అర్చకులు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అనువంశిక అర్చకుడు ప్రతాపరామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అన్నా చెల్లెలు, అక్కా తమ్ముడు ప్రేమానురాగాలకు ప్రతీకయిన రాక్షబంధన్ వేడుకలు సోమవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు అక్కా చెల్లెలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్‌కు రాఖీ కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు.

## కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు రాఖీ కట్టిన బాలసదన్ విద్యార్థులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారు,జిల్లా మహిళా సాధికారత




కేంద్రం బృందం వారు జిల్లా సమీకృత కార్యాలయం మీటింగ్ హాల్‌లో,బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు అడిషనల్ కలెక్టర్ రాంబాబుకి,జిల్లా ఆర్డీవోలు,జిల్లా అధికారులందరికీ, కార్యాలయ సిబ్బందికి బాల సదన్ పిల్లలతో రాఖీలు కట్టించడం జరిగింది .స్వీట్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.బి.నరేష్,మిషన్ శక్తి స్కీం కింద వున్న స్కీమ్స్ గురించి వివరించడం జరిగింది.ఇందులో జిల్లా అధికారులు హబ్ స్టాఫ్,ప్రో.కొండయ్య,సఖి స్టాఫ్ పాల్గొన్నారు.

## పొలాస వేయి లింగాల ఆలయంలో మద్యన హారతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలో గల సహస్ర వేయి లింగాల త్రిమూర్తుల ఆలయంలో మూడో శ్రావణ సోమవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మద్యాహ్న బ్రాహ్మణ హారతి ఆశీర్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మంగళహారతిని పట్టుకొని హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు నెరవేరాలని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



## ఘనంగా రాఖీ పౌర్ణమి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

సోదర భావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు.ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కాచెల్లెల్లు అన్నాతమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు.అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ పండుగ కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యమిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి నాడు ఈ రాఖీ



# రాజ్యాధికారం కోసం బహుజనులు ఏకంకావాలి

## -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*గుండాల, ప్రభాతవార్త :*

బహుజనుల రాజ్యాధికారం కోసం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గుండాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంగా ఉండి బహుజనులు ఎన్నిక అయ్యేం దుకు సమిష్టి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతూ .. పిడికెడు మందితో పోరాట ఉద్యమాన్ని ప్రారంభించి రాజకారుల గుండెల్లో నిద్రపోయి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన ధీరశాలి సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. బహుజన ఆత్మగౌరవ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ అని ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్ (తీన్మార్ మల్లన్న) కొనియాడారు. సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక మానవత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికి నిలిచి ఉంటుందని చెప్పారు. పాపన్న స్ఫూర్తితో



బహుజనులు ఏకం కావాలని, రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలను ఆదివారం గుండాల మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు. నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు రూపకల్పన చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బీర్ల ఫౌండేషన్ వైస్ చైర్మన్ వీరసరపు యాదగిరిగౌడ్ చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు నేతలకు కొనియాడడంతో పాటు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ జడ్పీవైస్ చైర్మన్ గడ్డమీద పండరి, సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, కమిటీ గౌరవ అధ్యక్షుడు సూదగాని రామచంద్రయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు పోలిశెట్టి వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి దత్తూరి మల్లయ్యగౌడ్, కార్యదర్శి బత్తిని మహేష్‌గౌడ్, కోదారి శ్రీనివాస్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం బోలగాని జయరాములుగౌడ్, గడ్డమీది పాండరిగౌడ్, నునెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, గిరికత్తుల శ్రీనివాస్‌గౌడ్, కానుగు బాలరాజు, గూడ రాజబోస్‌గౌడ్, పొన్నగాని నారాయణ, పొన్నగాని మహేష్, చంద్రగిరి ఉప్పలయ్య, తాళ్ళపల్లి లక్ష్మీనారాయణ, కారుపోతుల లింగస్వామి, పొన్నగాని నరసయ్య, బొమ్మగాని రాజు, గౌడ కులస్తులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, సొసైటీ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటీ కోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

మొదటి పేజీ తరువాయి

అందరు రైతులకు అందిస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సాగునీటి కోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్న విషయాన్ని మరోసారి స్పష్టంగా తెలియజేయాలన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. సీజనల్ వ్యాధుల



నివారణలో భాగంగా ఈ సీజన్‌లో మూడవ విడత జ్వర సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందాలు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులో తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫీవర్ సర్వేపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను



ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలని వానకాలం సీజన్ ముగిసేలోపు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఉన్నత పాఠశాలను, ఆసుపత్రి కార్పోరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంలో భాగంగా చేపట్టిన అంశాలపై ఆయన సంబంధిత ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేనేత, జౌళి వస్త్రాలను ప్రోత్సహించే విధంగా సోమవారం ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జిల్లాకు బదిలీపై వచ్చిన పలువురు జిల్లా అధికారులను జిల్లా అధికారుల సంఘం శాలువాతో సన్మానించి స్వాగతం తెలపగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నల్గొండ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం బ్రహ్మకుమారీలు జిల్లా అధికారులకు రక్షాబంధనం చేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాన్ని విద్యార్థినీలు సైతం జిల్లా అధికారులకు రక్షాబంధనం గావించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, జడ్పిటిసి ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

# దైవ చింతలతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే

*ఆలేరు ప్రభాతవార్త:*

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సంతోష్ మాత దేవాలయంలో వార్షికోత్సవం వేడుకలు పురస్కరించుకొని సోమవారం స్థానిక దేవాలయంలో ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ మహిళా నాయకులు రాఖీ కట్టి ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి భక్తి బావం కలిగి ఉండాలని కోరారు. ఈ కారిక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, వీలం పద్మ, గంధమల అశోక్ నీలం వెంకటస్వామి కూళ్ల నరసింహులు, వల్లెపు ఉప్పలయ్య, పోరాల సతీష్, మలెల్లల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, ఉట్కూరు సురేష్, కర్ర అజయ్, దడిగె అనిల్, చిన్నంరాజు, అనిల్, జట్ట సిద్దులు, సంపత్, లోకేష్, భాస్కర్, నరేష్, అఖిల్, శివ, ఎండి.బాబా, జ్ఞానేందర్ బొడ్డు మల్లేష్, పాము అనిత, గడిపే రేణుక, జయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు ఆగష్టు 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివ లింగమునకు ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకముకములు, బిళ్వ అర్చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేక ములు, హారతులు, అన్న ప్రసాద విత రణ, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాఖీ పండుగ శుభాకాంక్షలు

*నకిరేకల్ 19 ప్రభాతవార్త*



అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి అక్క తమ్ముళ్ల అప్యాయ బంధానికి ప్రతీక రాఖీ పండుగ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డికి రాజగోపాల్‌రెడ్డికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్.

# ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి



ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమ వారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులపై ఆయన సమీక్షిస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని ముఖ్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించాలని అన్నారు. సోమవారం 22 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యా దులను సమర్పించారు. వీటిలో ఎక్కువగా వ్యక్తిగత అంశాలు, భూములు, ఉద్యోగ, ఉపాధికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రాఖీ పండుగ వేళ ప్రాంగణంలో రద్దీ

*నకిరేకల్ 19 ప్రభాతవార్త*



రాఖీ పౌర్ణమి పండుగను పురస్క రించుకొని వివిధ వస్తువులు, రాఖీలు కొనేందుకు సోమవారం నకిరేకల్ పురపాలక కేంద్రానికి వారితో పాటు ఆయా ప్రాంతాల నుంచి ఇక్కకు వెళ్లే ప్రయా ణికులు, ప్రధానంగా మహి ళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు పుట్టినిళ్లకు వెళ్లే వారితో నకిరేకల్ కూడలిలో బస్టాండు, బస్సులు రద్దీతో కిక్కిరిసాయి. బస్సులు ప్రయాణ ప్రాంగణానికి రాగానే ఎక్కేందుకు ప్రయాణికులు గుంపులుగా పరుగులు తీశారు. హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ రూట్లలో ప్రయాణికులు ఎక్కువగా రాకపోకలు సాగించారు. హైదరాబాద్ వైపు నుంచి వచ్చే బస్సులన్ని కిక్కిరిసి ప్రయాణించాయి. ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులు కూడా ప్రయాణికులతో రద్దీగా కనిపించాయి.